ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 04, జూన్ 2026 16 పేజీలు



## భద్రాద్రికి పోలవరం బ్యాక్ వాటర్ ఎఫెక్ట్

**43 అడుగుల వరకు ముంపు ముప్పు**

**బూర్గంపహాడ్, భద్రాచలం పరిసరాల్లో పంట పొలాలకు నష్టపరిహారం పరిశీలన**

**సారపాక పెదవాగు వద్ద సీడబ్ల్యూసీ అధికారుల క్షేత్రస్థాయి పర్యటన**

**ముంపు ప్రాంత రైతుల్లో తీవ్ర ఆందోళన**

**శాస్త్రీయ సర్వేకు డిమాండ్**

భద్రాచలం/బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

2వ పేజీలో...



### ఖరీఫ్ సీజన్ ఎదుర్కొనేందుకు

# ప్రభుత్వం సిద్ధం

**ఆయిల్ పామ్ ఉద్యాన పంటలే రైతుల భవిష్యత్‌కు భరోసా**

**వ్యవసాయం నుంచి తాగునీటి వరకు ప్రతి రంగంలో ముందస్తు ప్రణాళిక అవసరం**

**రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ప్రత్యామ్నాయ పంటల సాగు, నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి**

**ఇందిరమ్మ ఇళ్లు, 2బిహెచ్‌కే గృహాల నిర్మాణాలు వేగవంతం చేయాలి**

ఖమ్మం, జూన్ 3, ప్రభాతవార్త:

ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వ్యవసాయం నుంచి త్రాగునీటి వరకు ప్రతి రంగంలో ముందస్తు ప్రణాళిక అవసరమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖరీఫ్2026 వ్యవసాయ ప్రణాళిక, ఖమ్మం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, వైరా, సత్తుపల్లి ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఖరీఫ్2026

2వ పేజీలో...




2వ పేజీలో...

# మధిరకు ఐటీహబ్ మంజూరు

**సర్వే నంబర్ 43లో ఉన్న 1.16 ఎకరాల కేటాయింపు**

**హామీని నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం**

**యువత ప్రజలు నుండి వెలువెత్తుతున్న హర్షాతిరేఖాలు**

మధిర జూన్ 3 ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం తో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఐటి హబ్ ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ (టీజీఐఐసీ) వైస్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ గతంలో పంపిన నివేదికలు, లేఖలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతరాష్ట్ర ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్ విభాగం ఇచ్చిన నివేదికలకుప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. పట్టణంలోని సర్వే నెంబర్ 46 లో ఐటి టవర్ నిర్మాణానికి గాను అవసరమైన 1.16 ఎకరాల భూమిని



# గోదావరిపై.. నిఘా!

**గోదావరి గర్జనకు ముందే గట్టి కవచం..!**

**ముంపు ముప్పుపై యంత్రాంగం అప్రమత్తం**

**ఏడు మండలాలకు వరద హెచ్చరిక గంటలు**

**ప్రాణనష్టం జరగకూడదే లక్ష్యం**

**పునరావాస కేంద్రాలు సిద్ధం చేయండి**

**బోట్లు, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచండి**

**డ్రోన్లతో సహాయక చర్యలకు ప్రణాళిక**

**వరదల వేళ సెలవులకు నో చెప్పిన అధికారులు**

**గిరిజన గ్రామాలకు ప్రత్యేక రక్షణ చర్యలు**

**2022 వరదల అనుభవాలతో కొత్త కార్యాచరణ**

**గోదావరి వరదలకు ముందస్తు కవచం**

**సమన్వయంతోనే విపత్తును ఎదుర్కోవాలి**

**శాఖల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశం**

భద్రాచలం, ప్రభాతవార్త ప్రతినిధి : 2022లో సంభవించిన గోదావరి మహావరదల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది వరదల ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని భద్రాచలం సబ్‌కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వైద్య, పంచాయతీరాజ్, మత్స్యశాఖ తదితర విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే వరదల వల్ల కలిగే నష్టాలను తగ్గించవచ్చని స్పష్టం చేశారు. బుధవారం సబ్‌కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన డివిజనల్ స్థాయి వరద సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు.

ముంపు మండలాలపై ప్రత్యేక నిఘాజిల్లాలో ప్రతి సంవత్సరం గోదావరి వరదల ప్రభావం అధికంగా ఉంటున్న నేపథ్యంలో ముంపుకు గురయ్యే ఏడు మండలాల గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. గతంలో వరదల సమయంలో ఏ గ్రామాలు ప్రభావితమయ్యాయో గుర్తించి అదే ప్రాతిపదికన ముందస్తు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ముంపు గ్రామాల ప్రజలను తరలించేందుకు అవసరమైన పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించి వాటిలో అన్ని మౌలిక వసతులు సిద్ధం చేయాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలువరదల సమయంలో ప్రజలను

2వ పేజీలో...

## గోదావరిపై గట్టి నిఘా..!

### మొదటి పేజీ తరువాయి..

తరలించిన తర్వాత వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ఆహారం, విద్యుత్, వైద్యసేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.పునరావాస కేంద్రాల్లో 24 గంటల విద్యుత్ సరఫరా కొనసా గాలని, అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య శాఖ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.బోట్లు - లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచాలిమత్స్యశాఖ అధికారులు బోట్లు, గజ ఈతగాళ్లను ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచాలని సూచించారు. పోలీస్, అగ్నిమాపక, ఎన్‌డీఆర్‌ఎఫ్, డీడీఆర్‌ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలతో సమన్వయం చేసుకుంటూ రక్షణ చర్యలకు కావలసిన లైఫ్ జాకెట్లు, తాళ్లు, చెట్లు తొలగించే కట్టర్లు తదితర సామగ్రిని అందు బాటులో ఉంచాలని ఆదేశించారు.డ్రోన్లతో ఆహార సరఫరారవాణా సౌకర్యాలు పూర్తిగా నిలిచిపోయే గ్రామాలను గుర్తించి డ్రోన్ల ద్వారా తాగునీరు, ఆహార పొట్లాలు సరఫరా చేసే విధంగా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. ఇందుకోసం డ్రోన్ ఆపరేటర్లకు ముందుగానే శిక్షణ ఇవ్వాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. వాగులు, చెక్‌డ్యాముల వద్ద అప్రమత్తఇరిగేషన్, మత్స్యశాఖ అధికారులు వాగులు, చెక్‌డ్యాములు పొంగిపొర్లే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి ఇసుక బస్తాలు, జేసీబీలు, డీజిల్ జనరేటర్లు సిద్ధంగా ఉంచుకో వాలని సూచించారు. వరదల తీవ్రత పెరిగే ప్రాంతాల వద్ద ప్రత్యేక రక్షణ బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాల్లో మైకుల ద్వారా హెచ్చరికలు ముంపు గ్రామాల్లో పంచా యతీ కార్యదర్శుల ద్వారా మైకుల సహాయంతో ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. ముఖ్యంగా లంక గ్రామాల ప్రజలకు పశు, పంట, ప్రాణనష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.వరదల వేళ సెలవులకు నోవరదల సమయంలో ఎలాంటి శాఖకు చెందిన ఉద్యోగులు అనుమతి లేకుండా సెలవులు తీసుకోవద్దని సబ్‌కలెక్టర్ స్పష్టం చేశారు.

విపత్తు సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రధాన బాధ్యతగా భావించి అందరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.'ప్రాణనష్టం జరగకూడదు' లక్ష్యంగా పని చేయాలిగోదావరి వరదలు ప్రతి సంవత్సరం వచ్చే సహజ విపత్తులని, అయితే ముందస్తు ప్రణాళికలతో వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చని మృనాల్ శ్రేష్ట అన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు, పశుసంపద, పంటలకు నష్టం జరగకుండా చూడటమే అన్ని శాఖల ఉమ్మడి లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.

వచ్చే సమీక్షా సమావేశానికి ప్రతి శాఖ పూర్తి స్థాయి వరద కార్యాచరణ ప్రణాళికతో హాజరుకావాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో డీఎస్పీ అరుణ్‌కుమార్, ఎస్‌డీసీ ఆనంద్‌కుమార్, డీఎల్పీఓ సుధీర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీధర్, ఏవో భగవాన్‌రెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధం

### మొదటి పేజీ తరువాయి..

సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో అన్ని ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వచ్చే వారం నుంచే రైతు వేదికల ద్వారా రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలు, ఇతర సాగు ప్రాంతాలను గుర్తించి రైతులకు తగిన ప్రత్యామ్నాయ పంటలను సూచించాలని తెలిపారు.వర్షపాతం పరిస్థితులపై నిరంతరం రైతులకు సమాచారం అందించాలని, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రైతు వేదికలను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ వ్యవసాయ, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా యూరియా లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా, ఇతర ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. పచ్చిరొట్టె విత్తనాల సబ్సిడీ నిజమైన రైతులకు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పంట కోత అనంతరం వరి కొయ్యలు, పంట అవశేషాలకు నిప్పు పెట్టడం వల్ల అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొంటూ, అధికారుల సూచనలను పట్టించుకోకుండా పొలాల్లో నిప్పు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు విస్తృత అవగాహన కల్పించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను పునఃసమీక్షించాలని, స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని రైతు వేదికల ద్వారా ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం ఆయిల్ పామ్ సాగులో దేశంలో అగ్రస్థానంలో ఉందని, ఖమ్మం జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని తెలిపారు. మరో మూడు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా తెలంగాణను మరింత ముందంజలో నిలిపేందుకు అధికారులు, రైతులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.వ్యవసాయ సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం ఉద్యాన పంటల విస్తరణేనని, ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగును ఎంత విస్తీర్ణంలో చేపట్టినా ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, ఎలాంటి పరిమితి లేదని స్పష్టం చేశారు. జిల్లాలో త్రాగునీటి సమస్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భారత వాతావరణ శాఖ సమాచారం ఆధారంగా నాగార్జునసాగర్‌కు నీటి లభ్యతపై అంచనాలు వేసుకుంటూ ఖరీఫ్ కాలువల నిర్వహణపై వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.కాలువలలో ఉన్న బ్రిచ్‌లు, మరమ్మతు పనులు, నిర్వహణ పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సీతారామ ఎత్తిపోతల పథకంలోని జూలూరుపాడు టన్నెల్ పనులను ప్రాధాన్యతతో చేపట్టడంతో పాటు అవసరమైన అటవీ అనుమతులు పొందాలని సూచించారు. సత్తుపల్లి పట్టణంలో నిర్మించిన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు నీటి వనరు ఉందా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నీటి వనరు లేకపోతే ప్లాంట్ వినియోగంపై ప్రత్యామ్నాయ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. త్రాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలిపారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని మంత్రి ఆదేశిం చారు. నగర సుందరీకరణ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణను పూర్తి స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రజల అంగీకారం ఉన్న ప్రాంతాల్లో నగర అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణ మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టాలన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఐదు యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనులను వేగవంతం చేయాలని సూచించారు. నగరంలోని డివైడర్లపై అందమైన మొక్కలు నాటేందుకు అటవీ శాఖతో సమన్వయం చేసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల, ఖమ్మం నగర పరిధిలోని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించారు. మిగిలిన పనులకు అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఒక్క గుడిసె కూడా మిగలకుండా చూడాలని, మొదటి దశలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మంజూరు పొందినప్పటికీ నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల స్థానంలో అర్హులైన పేద కుటుంబాలకు అవకాశం కల్పించాలని సూచించారు. రెండవ దశలో అత్యంత పేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌అండ్‌బి శాఖ చేపడు తున్న అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి కావాలని, చివరి దశలో ఉన్న మెడికల్ కళాశాల హాస్టల్ భవనాలను వెంటనే పూర్తి చేసి వినియోగానికి అప్పగించాలని సూచించారు. ఖమ్మం మార్కెట్ అభివృద్ధికి ప్రతిపాది ంచిన పనులను వేగవంతం చేయాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాలుగు లైన్ల రోడ్లను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు అత్యధికంగా పేద ప్రజలు నివసించే ప్రాంతమని, జూన్ నెల చివరి నాటికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు కుడి, ఎడమ వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి గ్యాప్ లేకుండా పూర్తి చేయాలని తెలిపారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లా డుతూ.. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్2026 వ్యవసాయ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా వివిధ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. సహజ వ్యవసాయం, నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నా మని తెలిపారు.జిల్లాలో రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, యూరియా వృథా కాకుండా అవసరమైన పరిమాణంలో మాత్రమే పంపిణీ చేసేలా చర్యలు తీసు కుంటామని చెప్పారు. తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మధిరకు ఐటీహబ్ మంజూరు

### మొదటి పేజీ తరువాయి..

ఈ మేరకు గతంలోనే గుర్తించి కేటాయించడం జరిగిన సంగతి తెలిసిందే. ఆంధ్ర సరిహద్దు కాగల తెలంగాణ తొలి పట్టణంగా ఉన్న మధిర కేంద్రంగా ఐటీ హబ్ ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతంలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉపాధి అవకాశాల కల్పనకు సంబంధించి ఉపయోగకరంగా ఉంటుందని డిప్యూటీ సీఎం ఎన్నికల సందర్భంగా తెలపడంతో పాటు ఈ ప్రాంతాన్ని మౌలిక వసతుల కల్పన విద్య ఉపాధి అవకాశాలు కల్పనకు సంబంధించి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఐటీ టవర్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు లభించడం ద్వారా ఎన్నికల హామీలు నెరవేర్చడంతో టెక్ రంగానికి చెందిన యువత తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యువతకు పెద్ద ఎత్తున పెరగనున్న సాఫ్ట్వేర్ ఉపాది అవకాశాలు మధిర ప్రాంత సాఫ్ట్వేర్ టెక్నాలజీ సంబంధిత విద్యను అభ్యసిస్తున్న యువతకు యువతకు స్థానికంగానే ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి జరగనుంది. ఐటీ హబ్ నిర్మాణానికి సంబంధించి ప్రాథమిక అంచనాలు, సమగ్ర ప్రాజెక్టు నివేదికను (డి పి ఆర్) త్వరితగతిన సిద్ధం చేయాలని టిజిఐఐసి సంస్థను ప్రభుత్వం ఆదేశించింది. ప్రాజెక్టు వ్యయానికి తగిన బడ్జెట్ కేటాయింపులు జరిపేందుకు వీలుగా తక్షణమే నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాలని సూచించింది.కాగా మధిర ప్రాంతానికి ఐటీ టవర్ మంజూరు కావడం పట్ల యువత, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం మధిరను ఐటీ హబ్ గా మార్చేందుకు కృషి చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు హర్షం కృతజ్ఞతలుమధిర పట్టణంలో ఐటీ హబ్ ఏర్పాటుకు డిప్యూటీ సీఎం కృషితో ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు హర్షంతో పాటు డిప్యూటీ సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నుండి మంజూరైన ఉత్తర్వులు కాపీలను ప్రదర్శించారు. డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ తలుపుల వెంకటేశ్వర్లు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్మన్ కోనదని కుమార్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మిర్యాల రమణ గుప్తా తన్నీరు రామకృష్ణ నవీన్ రెడ్డి కౌన్సిలర్లు పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును పరిగణలోకి తీసుకొని డిప్యూటీ సీఎం ఐటీ హబ్ ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. భవిష్యత్తులో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా పోటీ పరీక్షలకు శిక్షణ పొందే యువతకు మేలు జరగనున్నదని వారు పేర్కొన్నారు.

## గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి

**కొత్తగూడెం, జూన్ 3 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. జూన్ 4,6,8,10 తేదీలలో నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై బుధవారం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లడం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించడం, గ్రామాలు, వార్డుల స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టడం లక్ష్యంగా గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ, వార్డు సభల ద్వారా ప్రజలకు వానాకాల సన్నద్ధత, పారిశుధ్య నిర్వహణ, అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, చెరువులు, జల వనరుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కల నాటకం మరియు సంరక్షణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించేందుకు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు గ్రామ, వార్డు సభలను సమర్థవంతమైన వేదికలుగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.

## భద్రాద్రికి పోలవరం బ్యాక్ వాటర్ ఎఫెక్ట్

**భద్రాచలం/బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రభావం 43 అడుగుల కాంటూర్ వరకు ఉండే అవకాశం ఉందని, దీనివల్ల భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాల పరిసర ప్రాంతాల్లోని వందలాది ఎకరాల పంట పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. బుధవారం సీడబ్ల్యూసీ అధికారుల ఉన్నత స్థాయి బృందం బబూర్గంపహాడ్ మండలంలోని సారపాక పెదవాగు పరివాహక ప్రాంతాన్ని, భద్రాచలం గోదావరి కరకట్ట పరిసర ప్రాంతాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించింది. గోదావరి నదికి పోలవరం బ్యాక్ వాటర్ తోడైతే వరద సమయంలో నీటి మట్టం ఎంతమేరకు పెరుగుతుంది? ఏఏ ప్రాంతాలు ముంపునకు గురవుతాయి? అనే అంశాలపై అధికారులు శాస్త్రీయంగా అధ్యయనం చేశారు.

### 43 అడుగుల కాంటూర్ ఎందుకు కీలకం?

పోలవరం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 45.72 మీటర్లు (150 అడుగులు). అయితే, వరద సమయంలో బ్యాక్ వాటర్ ప్రభావం వల్ల భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 43 అడుగుల వరకు చేరే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ గతంలోనే హెచ్చరించింది. దీనివల్ల భద్రాచలం టెంపుల్ టౌన్‌తో పాటు, బూర్గంపహాడ్ మండలంలోని సారపాక, నాగినేనిప్రోలు, ఇరవెండి, బూర్గంపహాడ్ గ్రామాల పరిధిలోని లోతట్టు పంట భూములు పూర్తిగా మునిగిపోయే ప్రమాదం పొంచి ఉంది.

సారపాక వద్ద గోదావరిలో కలిసే పెదవాగు.. పోలవరం బ్యాక్ వాటర్ సమయంలో రివర్స్ ఫ్లో కారణంగా ఉధృతంగా మారే అవకాశం ఉంది. దీనివల్ల వాగు పరివాహకంలోని వందలాది ఎకరాల వరి, మిర్చి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం: సీడబ్ల్యూసీ అధికారి

ఈ సందర్భంగా సి డబ్ల్యూ సి అధికారి వివరణ ఇస్తూ ... పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావిత ప్రాంతాలను గుర్తించేందుకు క్షేత్రస్థాయి సర్వే చేస్తున్నామని,సారపాక పెదవాగు, గోదావరి సంగమ ప్రాంతంలో వరద ప్రవాహం, ముంపు స్థాయిని లెక్కిస్తున్నామని,43 అడుగుల కాంటూర్ మ్యాపింగ్ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని తెలియజేశారు. ఆర్ అండ్ ఆర్ (పునరావాస) ప్యాకేజీ కింద నష్టపోయే రైతులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

### అన్నదాతల ఆవేదన.. డిమాండ్లు

గత ఏడాది వచ్చిన వరదల్లోనే తమ పొలాలు నెలరోజుల పాటు నీటిలోనే ఉండిపోయాయని, పంట మొత్తం నాశనమై తీవ్రంగా నష్టపోయామని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు పోలవరం పూర్తయితే ఏటా ఇదే పరిస్థితి పునరావృతమవుతుందని భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు ప్రభుత్వానికి పలు విన్నపాలు తెలియజేశారు. 43 అడుగుల కాంటూర్ లోపు ఉన్న ప్రతి ఎకరా భూమికి శాశ్వత నష్టపరిహారం చెల్లించాలని, ముంపు ప్రాంత రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని, ప్రతి ఏటా జరిగే వరద నష్టానికి పంట బీమా అమలు చేయడంతో పాటు, పెదవాగుపై తక్షణమే రక్షణ కరకట్టలు నిర్మించాలని కోరారు. సిడబ్ల్యుసి అధికారులు రూపొందించే తుది నివేదిక ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నష్టపరిహారం, పునరావాసంపై కీలక నిర్ణయం తీసుకోనున్నాయి. కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సైతం ఈ ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## మూగజీవాలను బలికొన్న విద్యుత్ తీగలు

**మేతకు వెళ్లి తిరిగిరాని అనంత లోకాలకు మూగజీవాలు**

**దుక్కి ఆవులు కావడంతో లబోదిబో మంటున్న రైతులు**

టేకులపల్లి, ప్రభాతవార్త:



టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని కొండగలబోడు గ్రామంలో ఉదయం మేతకు వెళ్లిన ఐదుగురి రైతుల పశువులు గాలి దుమారానికి మద్రాస్ తండా గ్రామానికి చెందిన వట్టం వీరయ్య అనే రైతు పొలంలో కిందపడ్డ స్తంభం తీగల విద్యుత్ ఘాతంతో మృతి ఘటన చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే కొండగులపాడు గ్రామానికి చెందిన పశువులు ఐదుగురు రైతుల వివరాలు జరుపల భాస్కర్ కు చెందిన ఒక ఆవు, జరుపల రవి కి చెందిన ఒక ఆవు, కేలోత్ వీరన్న కు చెందిన ఒక ఆవు, భూక్య బాలాజీ కు చెందిన ఒక ఆవు, భూక్య బద్రు కు చెందిన ఒక ఆవు, ఈ మూగజీవాలు విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి దుక్కి దున్నే ఆవులు కావడం వ్యవసాయ కాలం దగ్గర పడటంతో రైతులు కన్నీరుగా విద్యుత్ శాఖ స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు వాబోతున్నారు

**వెటర్నరీ డాక్టర్ వివరణ:** మృతి చెందిన ఐదు జీవాల మరణం పై పంచనామా నిర్వహించినట్లు వైద్య పరీక్షలు రిపోర్టు పై అధికారులకు పంచనామా పత్రాలను సబ్మిట్ చేయనట్టు ఆయన తెలిపారు

## భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత

**రెండు వాహనాలతో పాటు నలుగురు అరెస్ట్**

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :

కూనవరంభద్రాచలం రహదారిపై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బుధవారం నిర్వహించిన తనిఖీల్లో భారీగా ఎండు గంజాయి పట్టుబడింది. రెండు ద్విచక్ర వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న దాదాపు 9.500 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, నలుగురు నిందితులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, ఈఎస్ కే.తిరుపతిల ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ సిహెచ్. శ్రీహరి రావు తన సిబ్బందితో కలిసి భద్రాచలం రోడ్డులోని ఇసుక రీచ్ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కూనవరం వైపు నుండి అనుమానాస్పదంగా వస్తున్న రెండు బైకులను ఆపి సోదా చేశారు. మొదటి వాహనం (యమహా ఎంప్టీ 15 టీజీ 03 ది 2091): ఈ బైక్‌ను తనిఖీ చేయగా 4.300 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. దీనిని తరలిస్తున్న ఖమ్మం జిల్లా మామిళ్ళగూడెంకు చెందిన భానోత్ వీరేందర్, రమణగుట్టకు చెందిన గుత్తికొండ యశ్వంత్‌లను అధికారులు అరెస్ట్ చేశారు. రెండవ వాహనమైన (హోండా షైన్ టీఎస్ 04 ఈఆర్ 2054)లో 5.200 కేజీల గంజాయి దొరికింది. ఖమ్మం జిల్లా లెనిన్ నగర్‌కు చెందిన షేక్ ఖాసీం, పాండురంగాపురానికి చెందిన షేక్ అమీర్‌లను పట్టుకున్నారు.నిందితులు ఈ గంజాయిని సీలేరు ప్రాంతం నుండి ఖమ్మం జిల్లాకు తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. పట్టుబడిన 9.500 కేజీల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 6,20,000 ఉంటుందని అధికారులు తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుళ్లు ఖలీల్ అహ్మద్, జమాల్ షరీఫ్, కానిస్టేబుళ్లు శివకుమార్, నాగరాజు, ప్రసన్నకుమార్, ఉపేందర్‌లు పాల్గొన్నారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై ఎలాంటి సమాచారం ఉన్నా 1800 425 2523 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని ఎస్ఐ శ్రీహరి రావు కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.



## భద్రాచలంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

**కిలో గంజాయి, బైక్ స్వాధీనం**

భద్రాచలం, ప్రభాతవార్త :




భద్రాచలం పట్టణంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ. 45,000లు విలువ చేసే ఒక కేజీ గంజాయి, ఒక మోటార్ సైకిల్, మరియు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... భద్రాచలం డీఎస్పీ ఆదేశాల మేరకు భద్రాచలం టౌన్ ఎస్ఐ పి. శ్యాం ప్రసాద్ తన సిబ్బందితో కలిసి బుధవారం ఉదయం గోదావరి కరకట్ట, రెడ్డి సత్రం సమీప ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు. వారిని విచారించగా, భద్రాచలానికి చెందిన వాడపర్తి సురేష్, షేక్ షఫీర్ పాషా (అలియాస్ సప్పు) గా గుర్తించారు. వీరిద్దరూ గత కొంతకాలంగా గుర్తుతెలియని వ్యక్తుల నుండి గంజాయిని కొనుగోలు చేసి, చిన్న చిన్న ప్యాకెట్లుగా మార్చి భద్రాచలం, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు విచారణలో తేలింది. నిందితులపై భద్రాచలం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ బి. రామకృష్ణ కేసు నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పి అరుణ్ కుమార్ మాట్లాడుతూ .. ఈ మధ్య కాలంలో భద్రాచలం ప్రాంతంలో చాలామంది యువకులు గంజాయి సేవించడానికి, రవాణా చేయడానికి అలవాటు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచి, వారు మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత మత్తుకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు.ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసినా, సేవించినా, లేదా వారికి సహకరించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం, రవాణా, నిల్వకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలపాలని, సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో పట్టణ సిఐ నాగరాజు, ఎస్ఐలు సతీష్, శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప పట్టివేత

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని పర్ణశాల లింగాపురం సెక్షన్లో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను దుమ్ముగూడెం రేంజ్ అధికారి కమల ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం దాడి చేసి పట్టుకున్నారు పట్టుకున్న టేకు కలప విలువ 1,86,711 రూపాయలుగా నిర్ధారించారు పట్టుకున్న టేకు కలపను భద్రాచలం డిపోకు తరలించారు ఈ దాడుల్లో ఎఫ్ ఎస్ ఓ నాగరాజు సిబ్బంది అన్నపూర్ణ వెంకటేశ్వర్లు రమేష్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## గుంపెల్ల గూడెంలో ఎక్సైజ్ దాడులు సుమారు రూ లక్షాపాతికవేలు మద్యం స్వాధీనం

కారేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త

సింగరేణి మండలం గుంపెల్ల గూడెం గ్రామంలోఇంట్లో నిల్వ ఉంచిన సుమారు లక్షా పాతిక వేలు లక్షల విలువైన మద్యాన్ని స్వాధీనపరచుకొని అప్పాయిగూడెంలోని ఎక్సైజ్ కార్యాలయానికి తరలించినట్లు ఎక్సైజ్ సీఐ ప్రశాంతి తెలిపారు.వివరాల్లోకి వెళితే సింగరేణి మండల పరిధిలోని గుంపెల్ల గూడెం గ్రామంలో బుధవారం ఎక్సైజ్ అధికారులు జరిపిన దాడుల్లో ఓ వ్యక్తి ఇంట్లో నిల్వ ఉంచిన మద్యాన్ని స్వాధీనపరచుకున్నట్లు ఆమె తెలిపారు.కేసు నమోదు చేసి వివరాలను వెల్లడిస్తామని అన్నారు. కాగా ఇటీవల యదేచ్చగా బెల్ట్ షాపులకు మద్యం తరలించడం పై పలు కథనాలు ప్రచురితం అవడంతో ఎక్సైజ్ అధికారులు ఎట్టకేలకు తనిఖీలు ముమ్మరం చేశారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :



మండలంలో జరిగిన పలు శుభకార్యాల్లో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించారు.ముందుగా కారేపల్లి బొడ్రాయి సెంటర్లో అభినయశ్రీ ఓనిల ఫంక్షన్ లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.అనంతరం చిత్తూరు లింగస్వామి కూతురు శ్రావ్యశ్రీ ఓనీల ఫంక్షన్లో పాల్గొని ఆశీర్వదించారు.అనంతరం రేగులగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకుడు రెడ్డబోయిన రామకోటి తల్లి దశ దిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోగర శ్రీను, నాగండ్ల జగన్,వెంకటేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల వైపు మరింత ఆసక్తి చూపాలి

**ఏన్కూరులో ఉమ్మడి ఖమ్మం**

**జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం**

**ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్**

**డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు,మాలోతు విగ్నేష్**

ఏన్కూరు, జూన్ 03, ప్రభాతవార్త :

యువత క్రీడల వైపు మరింత ఆసక్తి చూపాలని ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శెట్టి పల్లి నాగేశ్వరరావు..వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ తనయుడు మాలోతు విగ్నే ష్ పిలుపునిచ్చారు.మండల కేంద్రమైన ఏనుకూరులో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యా యి.తరుణ్ మెమోరియల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన పోటీలను డాక్ట ర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు..విగ్నేష్ కలిసి రిబ్బన్ కట్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు.ముందుగా వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన క్రీడాకారులను వైద్యులు శెట్టిపల్లి నాగేశ్వరరావు..మాలోతు విగ్నేష్..సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెం కటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్ లు క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆట లను ప్రారంభించారు.ఈ సందర్భంగా శెట్టిపల్లి నాగేశ్వరరావు..విగ్నేష్ మాట్లాడుతూ..యువత క్రీడలపై మరింత ఆ సక్తి పెంచుకోవాలని..అంతరించిపోతున్న ప్రాచీన గ్రామీణ క్రీడలను ప్రోత్స హించాలని వారు పిలుపునిచ్చారు.గ్రామీ ణ.. పట్టణ క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీ సేందుకు పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నా రు.క్రీడాకారులు క్రీడల్లో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.క్రికెట్ పోటీలు నిర్వ హించాలని నిర్వాహకులకు వచ్చిన ఆలోచన మంచి పరిణామం అని..క్రికెట్ పోటీలలో గెలుపోటములు సహజమ ని..ప్రశాంత వాతావరణంలో క్రికెట్ పోటీలు నిర్వహిం చుకోవాలని క్రీడాకారులకు వారు సూచించారు.క్రీడల నుంచి గెలుపు ఓటముల గురించి యువతకు తెలుసుకునే అవకాశం ఉంటుందని వారు అన్నారు.క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని వారు సూచించారు.క్రీడలు శరీర దారుఢ్యం మానసిక ఆరోగ్యం పెంపొంది స్తాయన్నారు.పోటీ తత్వంతో ప్రతిభ కనబరిచేందుకు క్రీడాకారులు ప్రయత్నించాలని..తద్వారా విజయం సమకూ ర్తుందని వారు అన్నారు.ఈకా ర్యక్రమ ములో గార్ల ఒడ్డు సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంక టేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గు లోతు ల చ్చిరాం నాయక్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరా వు,ఓబిసి మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మ న్ భూక్యా లాలు నాయక్,మాజీ ఎంపీటీసీ మేడా ద ర్మారావు, భువనేశ్వర్ రాజు,సామేలు,ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కృష్ణ ప్రసాద్,క్రీడా నిర్వాహకు లు నారా యణదాసు నరసింహారావు, ట్రస్టు సభ్యులు కొండపల్లి నాగేశ్వరరావు,కర్యావుల కోటేశ్వరరావు,కూరాకు ల రమేష్ ,అత్తులూరి కోట చారి,గోళ్ళ చిన్న స్వామి,పంతగాని నరేష్,నాని,నన్నే ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం ముంపు ప్రాంతాల రక్షణకు చర్యలు చేపట్టాలి

**- సీడబ్ల్యూసీ అధికారులకు బీఆర్ఎస్ నేతల వినతిపత్రం**

**సారపాక, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు ప్రభావంతో తెలంగాణలోని ముంపు ప్రాంతాల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ అశ్వాపురం, బూర్గంపాడు మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బుధవారం సీడబ్ల్యూసీ (పోలవరం ప్రాజెక్టు అథారిటీ) అధికారులకు వినతిపత్రం సమర్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్‌లో అధికారులను కలిసి పలు కీలక డిమాండ్లు ఉంచారు. తెలంగాణ ముంపు గ్రామాల కోసం ప్రత్యేక పునరావాస ప్యాకేజీ ప్రకటించాలని, సమగ్ర బ్యాక్‌వాటర్ అధ్యయనం చేపట్టాలని, పోలవరం ఆపరేషన్ రూల్ కర్వ్‌ను సవరించాలని, ప్రాజెక్టు డిజైన్, స్పిల్‌వే సామర్థ్యాన్ని పునఃసమీక్షి ంచాలని కోరారు. కిన్నెరసాని, ముర్రేడు తదితర వాగులపై ప్రత్యేక అధ్యయనం నిర్వహించాలని, భద్రాచలం పట్టణానికి శాశ్వత వరద రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పినపాక నియోజకవర్గంలో కొత్త ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్‌కు ప్రత్యేక రక్షణ, గోదావరి నదిలో డీసిల్టింగ్ పనులు చేపట్టాలని సూచించారు.



తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగించే ఎలాంటి నిర్ణయాలను అమలు చేయరాదని స్పష్టం చేశారు. కరకట్టలు, పంపింగ్ స్టేషన్లు, రక్షణ గోడలు, పునరావాస చర్యలు తదితర పనులను పోలవరం ప్రాజెక్టు వ్యయంలో భాగంగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. డిమాండ్లు అమలు కాకపోతే తెలంగాణ ప్రజల ఆస్తుల రక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కోడి అమరేందర్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, వెన్న అశోక్ కుమార్, కంచుగంట్ల వీరభద్రం, గొర్రెముచ్చు వెంకటరమణ, డాక్టర్ శివ్వారపు బాబు, బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, కర్రీ నాగేశ్వరరావు, భూక్య కృష్ణ, బొబ్బిలి దాసు, గోపికృష్ణ, రామకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేత

**- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**చేతులమీదుగా పట్టాలు అందజేత**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు భద్రాచలం



ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతులమీదుగా పట్టాల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఒక కార్యక్రమంలో మండలంలోని మారాయిగూడెం



అంజుపాక తూరుబాక గౌరవరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు త్వరలో జరుగుతుందని ఆయన తెలిపారు పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయంతో ఉందని అందుకు సీఎం రేవంత్ రెడ్డికని మంత్రులను ఎమ్మెల్యే అభినందించారు ఈ సందర్భంగా లబ్ధిదారులందరూ ఎమ్మెల్యేను శాలువా తో సన్మానించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ పలువురు గ్రామపంచాయతీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులులబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తునకు ఆర్థిక సాయం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండలంలోని గౌరారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఉయిక కన్నయ్య గత కొంత కాలంగా మూత్రపిండాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు సాయం కోసం బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ నిర్వాహకులను ఆశ్రయించగా స్పందించిన నిర్వాహకులు కన్నయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి గ్రామస్తుల సహకారంతో కలిపి వైద్య ఖర్చుల నిమిత్తం 2500/రూ ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ శ్యామల రవివర్మ ఉపాధ్యక్షుడు కణితి రాజు గ్రామ పెద్దలు మడివి నారాయణ సూర్యనారాయణ కట్టోజు సత్యనారాయణ గోవర్ధన్ సున్నం గంగరాజు



గుమ్మడి రమేష్ సోడి రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరం ఇందిరమ్మ ఇండ్లు

**- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**చర్ల, జూన్ 03, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల పాలిట వరంగా మారిందని భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కొనియాడారు. బుధవారం చర్ల మండలంలోని కలివేరు, పెద్ద మిడిసిలేరు గ్రామాల్లో ఆయన పర్యటించి, లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేశారు. కలివేరు గ్రామంలో 25 మందికి ఇందిరమ్మ ఇంటి పట్టాలను, అలాగే పెద్ద మిడిసిలేరు గ్రామంలో గతంలో మిగిలిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లుగా మారుస్తూ 23 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇండ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారుల కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తూ.. తమకు ఇంద్ర పట్టాలు అందేలా కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, అలాగే స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టాల పంపిణీ అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాల మధ్య ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును శాలువాతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా అవార్డు అందుకున్న పీవో రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త:** ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న గిరిజన




సంక్షేమ పథకాలు అమలులో అంకిత భావం నిబద్ధత మరియు గిరిజనుల సంక్షేమం కొరకు అభివృద్ధి పట్ల విశిష్ట సేవలు అందించినందుకు గాను ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా అవార్డు అందుకోవడం జరిగిందని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో జరిగిన జాతీయ పీవోస్ కార్పొరేషన్ లో దేశంలోని ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా అవార్డును నీతి అయోగ్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ ట్రైబల్ అఫైర్స్ మినిస్ట్రీస్ సెక్రెటరీ రంజాన్ చోప్రా చేతుల మీదుగా ఐదు లక్షల రూపాయల ప్రోత్సాహ పురస్కారాన్ని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తో కలిసి అందుకోవడం జరిగిందని ఆయన అన్నారు. అవార్డు అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాటుచేసినగిరిజన మ్యూజియం, ఎస్ సి హెచ్ జి మహిళలు గిరిజన రైతులు చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటున్న గిరిజన మహిళలకు ఆర్థికంగా చేయూత అందించడానికి ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ మరియు జిపిఎస్ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు విద్యార్థిని విద్యార్థులకు ఉద్దీపకం మరియు కెరీర్ గైడెన్స్ అమలు చేయడం గిరిజన తెగల గోత్రాల సేకరణ చేసి ఇలవేల్పుల చరిత్ర తో పాటు క్రీడల ప్రోత్సాహం తదితర కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు ఈ పురస్కారం లభించిందని అన్నారు. మంచిర్యాల జిల్లాలో స్థానిక సంస్థల జేసీగా పని చేసినప్పుడు బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీ సెస్ అవార్డును గవర్నర్ చేతులు మీదుగా బెస్ట్ రూరల్ టూరిజం అవార్డును ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఆదివాసి గిరిజనుల ఐక్యవేదిక తరపున ఆదివాసి వికాసరత్న బిరుదును అందుకోవడం జరిగిందని ఐటిడిఏ సంక్షేమ పథకాలు మరియు గిరిజనుల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నందుకు ఇప్పుడు జాతీయ స్థాయిలో అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన పద్మశాలి సంఘం నేతలు

**చర్ల ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ చర్ల మండలానికి చెందిన చెందిన



పద్మశాలి సంఘం నేతలు చింత నాగేంద్ర బాబు (నాగబాబు ), ఇరసవడ్ల రాము, చిప్ప మూర్తి, అలవాల మురళి, మరియు సిపిఎం పార్టీ సభ్యులు బండారి నరసింహారావులు బుధవారం భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మండల అధ్యక్షులు విజయ్ నాయుడు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చింత నాగేంద్ర బాబు (నాగబాబు ) మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ విధానాలు, రాష్ట్రంలో పార్టీ చేపడుతున్న కార్యక్రమాల పట్ల ఆకర్షితులై చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా డి సి సి ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి, మండల అధ్యక్షులు విజయ్ నాయుడు, సీనియర్ నాయకులు లంక రాజు, తాండవ రాయుడు, ముమ్మానేని అరవింద్, నాని బాబు, బ్రహ్మానంద రెడ్డి, మరియు కార్యకర్తలు పాల్గొని కొత్తగా చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రునికి ఆర్థిక సహాయం..

**- షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి గురై దీనావస్థలో కుటుంబం..**

**- మానవత్వం చాటుకున్న మిత్రులు, అల్కాపురి బ్యాడ్మింటన్ క్లబ్**



**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 03:** విపత్కర పరిస్థితుల్లో ఉన్న ఒక తోటి స్నేహితుడిని ఆదుకునేందుకు.తాము చదువుకున్న స్కూల్ రోజులను గుర్తుచేసుకుంటూ పూర్వ విద్యార్థులు చూపిన మానవత్వం స్థానికంగా పలువురిని కదిలించింది. అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన ఉడుగుల అశోక్ అనే యువకుడు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. గత రెండేళ్ల క్రితం జరిగిన ఒక దురదృష్టకర షార్ట్ సర్క్యూట్ కారణంగా అతడి కాలు పూర్తిగా దెబ్బతిని,నడవలేని స్థితికి చేరుకున్నాడు.కుటుంబాని కి పెద్ద దిక్కు అయిన అశోక్ మంచానికే పరిమితం కావడం,మరోవైపు అతడి తల్లి ఆరో గ్యం కూడా క్షీణించడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది.తమ తోటి మిత్రుడి కుటుంబం అనుభవిస్తున్న నరకయాతనను గమనించిన అశోక్ స్నేహితులు తక్షణమే స్పందించారు. 2006 వ సంవత్సరానికి చెందిన పదో తరగతి క్లాస్‌మేట్స్ అంతా ఒక తాటిపైకి వచ్చి, తమ వంతుగా రూ. 27,500 ల విరాళాలు సేకరించారు. అదేవిధంగా,వారి క్లాస్‌మేట్ అయిన అడిదల జానకిరామ్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని. తాను సభ్యుడిగా ఉన్న హైదరాబాద్‌లోని ఖిఅల్కాపురి బ్యాడ్మింటన్ క్లబ్ఖి ద్వారా మరో రూ. 15,000 ల ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు.స్నేహితుల సమిష్టి కృషితో సేకరించిన మొత్తం రూ. 42,500 ల ఆర్థిక సహాయంలో మంగళవారం నాడు అశోక్ భార్యకు మిత్రులందరి సమక్షంలో అందజేశారు. ఈ క్లిష్ట సమయంలో తమ కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని, దేవుడిలా వచ్చి ఆదుకున్న 2006 పదో తరగతి మిత్రులందరికీ,అలాగే హైదరాబాద్ అల్కాపురి బ్యాడ్మింటన్ క్లబ్ నిర్వాహకులకు అశోక్ మరియు అతని భార్య, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్కాపురి బ్యాడ్మింటన్ క్లబ్ సభ్యుడు అడిదేల జానకిరామ్ రెడ్డి, చిన్నూరి సంపత్ కుమార్,గంధసిరి శ్రీను,కమటం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 03:**



వండలంలోని సంద్రలబోడు గ్రామానికి చెందిన సీరపు అపర్ణకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.3 లక్షల విలువ గల ఎల్ఓసీ పత్రాన్ని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్సకు దూరం కాకుండా ప్రభుత్వం అనేక ఆరోగ్య సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశమని పేర్కొన్నారు.సీరపు అపర్ణకు అవసరమైన వైద్య చికిత్స కోసం రూ.3 లక్షల ఎల్ఓసీ మంజూరు కావడం ఆనందంగా ఉందని, ఈ సహాయం వారి కుటుంబానికి ఎంతో ఉపశమనం కలిగిస్తుందన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని,ప్రజా సంక్షేమమే తన ధ్యేయమని, అవసరమైన సమయంలో ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తానన్నారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల ద్వారానే సాధ్యం

**- రామచంద్రాపురం సర్పంచ్ బూరెడ్డి స్వాతి**

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 03:**



ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందుతోందని రామచంద్రపురం సర్పంచ్ బూరెడ్డి స్వాతి అన్నారు బుధవారం గ్రామ పంచాయతీలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని విజ్ఞప్తి చేస్తూ సర్పంచ్ స్వాతి ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి పని చేస్తున్న గ్రామస్తుల తో సమావేశమయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, నోట్ పుస్తకాలు ఇవ్వడంతో పాటు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు ఉన్నాయన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు.తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోని చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలని పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణి డిపెండెంట్ లకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్**

**కార్యదర్శి వై.రామ్ గోపాల్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ :03:** సింగరేణి డిపెండెంట్ లకు వెంటనే ఆఫీస్ ఆర్డర్లు ఇవ్వాలని కోరుతూ మణుగూరు ఏరియా ఎస్వో టు జీఎం బి. శ్రీనివాస్ చారి, ఏజీఎం (పర్సనల్)సలగల రమేష్ లకు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం మెమోరాండం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిలో మెడికల్ ఫిట్ అయి ఉండి ఉద్యోగాల కొరకు వేసి చూస్తున్న డిపెండెంట్ లకు వెంటనే అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల కుటుంబాలు ఉద్యోగాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వెంటనే వారికి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్మిక సమస్యల పరిష్కారం కొరకు సేవ్ సింగరేణి జాత నిర్వహించామని ఈ సందర్భంగా మేనేజ్మెంట్ డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వడానికి అంగీకరించిందని కానీ నేటి వరకు చర్యలు తీసుకోలేదని వెంటనే వారికి అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వకపోతే సింగరేణి వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, పుల్లారావు,ఫిట్స్ సెక్రటరీలు శనిగరపు కుమారస్వామి, సాయి ప్రకాశ్ చారి, రవికుమార్, రాజేశ్వరరావు, వీ ఎస్పీ చారి , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

**- 15 లక్షల వ్యయంతో ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణం**

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 03:**



అశ్వాపురం మండల కేంద్రంలోని ఈద్గా ప్రాంగణంలో రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, యువకులు మరియు గ్రామస్తుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనల నడుమ ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం మరియు ప్రార్థనా స్థలాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని పేర్కొన్నారు. ముస్లిం సోదరుల విజ్ఞప్తి మేరకు ఈద్గా ప్రాంగణ అభివృద్ధి కోసం రూ.15 లక్షల నిధులు మంజూరు చేసి కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించడం సంతోషకరమైన విషయమన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తయిన అనంతరం ఈద్గా ప్రాంగణానికి రక్షణతో పాటు భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు అన్ని మతాల ప్రార్థనా స్థలాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వారు తెలిపారు.మత సామరస్యం, సామాజిక ఐక్యతను కాపాడుతూ ప్రతి వర్గానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని,ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి అశ్వాపురం మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.

## సుమంత్‌కు అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 03:**



ఇటీవల విడుదలైన ఆల్ ఇండియా ఐఐటీ ప్రవేశ పరీక్షలో 856వ ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరిచిన మణుగూరు మున్సిపాలిటీలోని శేషగిరినగర్ చెందిన బానోత్ సుమంత్‌ను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించారు.ఖమ్మంలోని శ్రీ చైతన్య కళాశాలలో విద్యనభ్యసిస్తున్న బానోత్ సుమంత్ జాతీయ స్థాయిలో 856వ ర్యాంక్ సాధించడం ఎంతో గర్వకారణమని అన్నారు. మణుగూరు ఏరియా పైలెట్ కాలనీ ఎక్స్ లెంట్ స్కూల్ పూర్వ విద్యార్థిగా సుమంత్ సాధించిన ఈ విజయం మణుగూరు ప్రాంతానికి, పినపాక నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకువచ్చిందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు బానోత్ రవి, అరుణలను అభినందిస్తూ, తమ కుమారుడి ఉన్నత విద్య కోసం వారు అందించిన ప్రోత్సాహం, సహకారం ప్రశంసనీయమని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించిన సుమంత్ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి ంచారు. ఈ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఖమ్మం శ్రీ చైతన్య కళాశాల బోటనీ లెక్చరర్ రావులపల్లి నరసింహారావు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధుల చెక్కులను వెంటనే పంపిణీ చేయాలి

**- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలి**

**- న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు**

**- మాయాబజార్ నిర్వాసితుడు హైట్ శివ**



**రుద్రంపూర్, జూన్ 3 ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ వీకే ఓసి విస్తరణలో భాగంగా 5 ఇంక్లైన్ మాయాబజార్ ప్రాంతంలో నివసిస్తున్న తమను ఖాళీ చేయించారని, ఆ సమయంలో యాజమాన్యం అధికారులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బాధితుడు హైట్ శివ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో తమ గోడును వెళ్ళబోసుకున్నాడు. గత ఏడాది జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు ఆర్డిఓ చుంచుపల్లి తహసిల్దార్ కొత్తగూడెం ఏరియా జిఎం తోపాటు మాయాబజార్ గ్రామస్తులు అందరి ఎదుట ముఖ్యంగా మూడు అంశాలపై చర్చించారని అన్నారు కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని వారికి ఇందిరమ్మ గృహాలు వెంటనే మంజూరు చేయాలని అన్నారు అదేవిధంగా 51 కుటుంబాలకు చెప్పిన రీతిగా సి ఎస్ ఆర్ నిధులను చెక్కుల రూపంలో పంపిణీ చేయాలని మంత్రి ఎమ్మెల్యే ఎంపీల సమక్షంలో ఇది వెంటనే జరగాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మాయాబజార్ లోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని కోరారు తమకు రావలసిన వాటిని అడుగుతున్నామని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు గతంలో తమకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకపోతే తాము న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు అండ...

**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పాల్గొన్న కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూన్ 3 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు అండ లభిస్తుందని, పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం విద్యానగర్ లోని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో 3.80 లక్షల రూపాయలతో 11 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కొత్వాల తోపాటు డిప్యూటీ మేయర్ లలితా కుమారిలు కలిసి పంపిణి చేశారు.

## డిపెండెంట్లకు న్యాయం చేయండి...

- మెడికల్ ఫిట్ అయినా వారికి నియామక పత్రాలు ఇవ్వాలి
- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట భారీ ధర్నా



**రుద్రంపూర్, జూన్ 3 ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో ఉద్యోగాలు పొందాలనే ఆశతో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మెడికల్ ఫిట్ డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ నాయకులు బుధవారం ఉదయం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారసులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు మాట్లాడుతూ... ఉద్యోగంలో ఉన్న సమయంలో అనారోగ్యం, ప్రమాదాలు లేదా ఇతర కారణాలతో కార్మికులు తమ సేవలను కోల్పోయిన సందర్భాల్లో వారి కుటుంబాలకు ఉపాధి భరోసా కల్పించాలనే ఉద్దేశంతో డిపెండెంట్ ఉద్యోగ విధానం అమలులోకి వచ్చిందన్నారు. అయితే మెడికల్ పరీక్షల్లో అర్హత సాధించి, అన్ని ప్రక్రియలు పూర్తి చేసుకున్నప్పటికీ వందలాది మంది వారసులు నెలల తరబడి, కొన్ని సందర్భాల్లో సంవత్సరాల తరబడి ఉద్యోగాల కోసం ఎదురు చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ లాభాల సాధనలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, అలాంటి కార్మికుల కుటుంబాలను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. మెడికల్ ఫిట్ అయిన ప్రతి వారసుడికి ఆలస్యం లేకుండా నియామక పత్రాలు అందజేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మరింత ఉధృతమైన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం నాయకులు జనరల్ మేనేజర్ షాలెం రాజు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, ఆఫీస్ బేరర్లు సందబోయిన శ్రీనివాస్, హుమాయూన్, పిట్ కార్యదర్శులు భూక్యా రమేష్, కమల్, సౌజన్య, సీనియర్ నాయకులు మండల రాజేశ్వరరావు, సురేందర్, మావర్ల శ్రీనివాస్, కొవ్వూరి రాజేశ్వరరావు, బండారి మల్లయ్య, అప్పారావు, శశివర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. అలాగే నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్న వారసులు, వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు.

## ఈవీఎంల గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం, జూన్ 3 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎంల గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నిర్వహించిన ఈ తనిఖీలో గోడౌన్ భద్రతా ఏర్పాట్లు, ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతా పరిస్థితులను పరిశీలించారు. ముందుగా గోడౌన్ సీల్‌ను పరిశీలించిన కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు సంబంధిత అధికారుల సమక్షంలో సీల్‌ను తెరిపించి గోడౌన్‌లోకి ప్రవేశించారు. అనంతరం ఈవీఎంలు, వీవీప్యాట్లు భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించి, తనిఖీ అనంతరం తిరిగి గోడౌన్‌కు సీల్ వేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ఈవీఎంల భద్రత విషయంలో అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, అనుమతి లేనిదే ఎవ్వరినీ లోపలికి అనుమతించరాదని సంబంధిత అధికారులు, భద్రతా సిబ్బందికి ఆదేశించారు. అలాగే సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, నిఘా వ్యవస్థను పరిశీలించారు. తనిఖీ అనంతరం గోడౌన్ తనిఖీ రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెంట్ రంగ ప్రసాద్, మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ అగర్వాల్, బీజేపీ జె. మోహన కృష్ణ, టీఆర్ఎస్ అనుదీప్ ఎస్, అమ్ ఆద్మీ పార్టీ రాంబాబు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్, అశోక్,భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు ఘన సన్మానం

- నగదు బహుమతులు అందజేసిన భద్రాద్రి పూర్వ విద్యార్థుల ఫోరం



**కొత్తగూడెం టౌన్, జూన్ 3 ప్రభాతవార్త:** ఏజెన్సీ గిరిజన పట్టభద్రుల సంక్షేమార్థం 2000 సంవత్సరంలో భద్రాచలం ఐటీడీఏ సంస్థ నెలకొల్పిన గిరిజన విద్యా కళాశాల పూర్వ విద్యార్థులు దాదాపు అందరూ సెటిల్ అయ్యారు. కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో స్కూల్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న తారాచంద్, మోహన్ రావు, శంకర్, నరేష్ బాబు, నరసింహారావు, శ్రీనివాస్ కబీర్దాస్, నరేంద్రబాబు, మోహన్ లు ఒక ఫోరంగా ఏర్పడి, కొత్తగూడెం స్థాయిలో గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎండి.జైనాబ్ 556/600 పాత కొత్తగూడెం, ఎం.ప్రత్యూష 545/600 ఆనందఖని, పి. శ్రీలేఖ 537/600 ఆనంద ఖని విద్యార్థినిలను, వారి తల్లిదండ్రులను కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్య, డిటి అంజద్ పాషా, శంకర్ రావు లు పూర్వ ప్రిన్సిపాల్ గిరిజన బిఈడి కళాశాల డాక్టర్ ప్రభుదయాల్ ఆధ్వర్యంలో నేడు 3.6.2026న ఘనంగా సన్మానించారు. నగదు పురస్కారంతో పాటు, ఫైల్స్, రాత పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు అందించి, ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను కొనసాగించాలని కోరారు. కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, డిటి లు అంజద్ పాషా, శంకర్ రావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అనేక విద్యార్థులకు ప్రేరణగ నిలిచే ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రెట్టింపు ఉత్సాహంతో మిమ్ములను విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. పూర్వ రాష్ట్ర పరిధిలో గల అన్ని ఐటిడిఏ ప్రాంతాల్లో పనిచేస్తున్న శిష్యులకు ఇదే తరహాలో విద్యార్థులను ప్రోత్సహించేలా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించేలా ప్రోత్సాహిస్తున్నట్లు పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభుదయాల్ వెల్లడించారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా నిర్వహించడం పట్ల పలువురు గిరిజన ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయ మిత్రబృందం పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాల పరామర్శ



**సుజాతనగర్, జూన్ 3 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర రావు బుధవారం వివిధ కుటుంబాలను పరామర్శించారు. సుజాతనగర్ కార్పొరేషన్ 23వ డివిజన్ వేపలగడ్డ గ్రామంలో ఇటీవల మరణించిన కెసిఆర్ వీరాభిమాని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చెన్నబోయిన వీరన్న కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి పార్టీ అన్నివేళలా కుటుంబానికి అండగా ఉంటుంది అని తెలియజేశారు. అదే విధంగా పార్టీ నాయకులు కసనబోయిన నర్సింహారావ్ మాతృమూర్తి రాములమ్మ దశదిన కార్యక్రమం లో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ గోవాడ గుణచరిత్, అన్వర్ పాషా, లావుడ్యా సత్యనారాయణ, పెద్దమళ్ళ నరేంద్ర, చింతలపూడి జగన్, శ్యామ్సుందర్ రెడ్డి, రమణ రెడ్డి, సత్యనారాయణ, చెల్లి రవి, కొండయ్య, సున్న వెంకన్న, రాజయ్య, నాగరాజు, మాసిన శ్రీకాంత్, వేములరాము, చెన్నబోయిన సంతోష్, మండే చంటి, వినోద్, వాసుమల్ల గౌతమ్, ప్రసాద్, పులి వెంకటేష్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ప్రమాదాల నివారణకు సమన్వయంగా పనిచేద్దాం...

- వరదలు, ప్రకృతి వైపరీత్యాలను కలిసికట్టుగా ఎదుర్కొందాం..
- సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, జూన్ 3 ప్రభాతవార్త:**



రాబోయే వర్షాకాలం నేపథ్యంలో ఎస్‌డీఆర్ఎఫ్, డిడిఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ టీం, అగ్నిమాపక శాఖలు వరదలు, ప్రకృతి వైపరీత్యాలను ఎదురుకునేందుకు అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్‌డీఆర్ఎఫ్, డిడిఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ టీం, అగ్నిమాపక శాఖలతో కోఆర్డినేషన్ మీటింగ్ బుధవారం నాడు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... లోతట్టు ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించి, అక్కడ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ముందస్తు చర్యలుగా రక్షక బృందాలను ముంపుకు గురయ్యే ప్రాంతాల సమీపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. బోట్లు, లైఫ్ జాకెట్లు, రోప్స్, చెట్లను తొలగించడానికి కావలసిన కట్టర్లను ఇతర రక్షణ సామాగ్రిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తులకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలుగా ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ క్రాంతి కుమార్, టీజీఎస్పీ అసిస్టెంట్ కమాండెంట్ మరియా దాస్,ఆపరేషన్ ఆర్ఐ బి. రవి, సింగరేణి రెస్క్యూ టీం ఇంచార్జ్ అనంత రాములు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు సుమంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామసభలు

**పాల్వంచ,జూన్ 3,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 4, 6, 8, 10 తేదీలలో మండలంలోని గ్రామపంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) తెలిపారు.గ్రామసభల్లో వర్షాకాల సన్నద్ధత,పారిశుద్ధ్య నిర్వహణ,కాలువల పూడికతీత,పొదల తొలగింపు,వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించనున్నారు.అలాగే తాగునీటి సరఫరా,సంబంధిత సమస్యల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలను సేకరించనున్నారు.ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్)తో పాటు ఎన్‌డబ్ల్యూఎం నిబంధనలు-2026పై అవగాహన కల్పించనున్నారు. "జల సంరక్షణ - మన సంరక్షణ" కార్యక్రమం కింద వర్షపు నీటి సంరక్షణ,ఇంకుడు గుంతల ప్రాధాన్యతపై చర్చించడంతో పాటు వృక్షారోపణ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించనున్నారు.ఈ గ్రామసభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలు, సూచనలు తెలియజేయాలని అధికారులు కోరారు. అలాగే కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పత్రికా ప్రతినిధులు సహకరించాలని ఎంపీవో విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మంలో ఘనంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు..

- ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు
- తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టిన బిఆర్ఎస్ శ్రేణులు

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:** మాజీ మంత్రి,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బిఆర్ఎస్ శ్రేణులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ, స్వరాష్ట్ర నిర్మాణంలోనూ ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. వక్తల ప్రసంగిస్తూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అడుగుజాడల్లో నడిచి, ఉద్యమ సమయం నుండి నేటి వరకు పార్టీ బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న నిరంతర శ్రామికుడు హరీష్ రావు అని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల (లిరిది) కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, లీగల్ సెల్ ప్రతినిధి బిచ్చాల తిరుమలరావు, మాజీ మండల



పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మాజీ నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ముఖ్య నాయకులు ముత్యాల వెంకటప్పారావు, తాజుద్దీన్, శీలంశెట్టి వీరభద్రం, ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, పిడతల రామ్మూర్తి, నెమలికొండ వంశీ, కొమ్ము కృష్ణయ్య, ఈదుల రాజేష్ నాయకులు బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, యలమద్ది రవి, కోడిరెక్క ఫ్రాన్సిస్, మాటేటి కిరణ్, ఊటుకూరు రవికాంత్, ఆరెంపుల వీరభద్రం, వీరేందర్ గౌడ్, నెమలి కిషోర్, బాసిపొంగు వేంకటేశ్వర రావు, ఇంటి మాధవి, పోలిపొంగు వెంకట్, చిన్న నాగరాజు, అశోక్, సిరాజ్, చోటు మరియు తదితర ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయం, సాగునీటి నిర్వహణకు ముందస్తు ప్రణాళికతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి
- పంట అవశేషాల దహనాన్ని పూర్తిగా నివారించాలి
- సాగునీటి లభ్యతపై రైతులకు ముందస్తు సమాచారం అందించాలి
- వ్యవసాయం, హార్టికల్చర్, ఇరిగేషన్ శాఖలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జూన్ 3, ప్రభాతవార్త:** జిల్లాలో వ్యవసాయం, సాగునీటి నిర్వహణకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బుధవారం ఇరిగేషన్, హార్టికల్చర్, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. నానో యూరియా ప్లస్ వినియోగంపై రైతుల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. వరి కోతల అనంతరం పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా పంట అవశేషాలను కాల్చినట్లయితే జరిమానాలు విధించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పొలాల్లో మంటలు పెట్టడం వల్ల అవి అదుపు తప్పి చెట్లు, పక్కనే ఉన్న పంటలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తదితర ఆస్తులకు నష్టం కలిగించే ప్రమాదం ఉందని, ఇలాంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులను పప్పు ధాన్యాలు, ఆయిల్ పామ్, కూరగాయలు, తదితర ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు పంట మార్పిడి విధానం, యూరియా వినియోగాన్ని తగ్గించే పద్ధతులపై క్రమం తప్పకుండా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల వారీగా బోర్‌వెల్ ఆధారంగా సాగు చేసే రైతులు, కాలువలపై ఆధారపడి, బోర్ల ద్వారా సాగు చేసే రైతులు, చివరి ఆయకట్టు రైతులను ముందుగానే గుర్తించాలని సూచించారు. తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో వీరు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉన్నందున బోర్‌వెల్ ఆధారంగా వరి సాగు చేయడం రైతులకు లాభసాటిగా ఉండదని పేర్కొన్నారు. చివరి ఆయకట్టు ప్రాంతాల రైతులను ప్రత్యేకంగా మ్యాపింగ్ చేసి స్థానిక సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల భాగస్వామ్యంతో ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం సాగునీటి సరఫరా, తదితర అంశాలపై ఇరిగేషన్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సాగునీటి లభ్యతపై రైతులకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, హార్టికల్చర్, ఇరిగేషన్, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పెరగాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 3 ప్రభాతవార్త:** ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగేలా తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్య, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించిన అంశాలపై బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో వివిధ కోర్సుల వారీగా అందుబాటులో ఉన్న సీట్లను పూర్తిస్థాయిలో భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు కొత్తగా ప్రవేశపెట్టిన కోర్సులను సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని, తల్లిదండ్రులను ప్రత్యక్షంగా కలుసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా సదుపాయాలు తదితర అంశాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలు



పునఃప్రారంభమయ్యే నాటికి తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పరిశుభ్రతతో పాటు ఇతర కనీస మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నుండి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్, ఐటీఐలు, ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో చేరేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు సైదులు, సతీష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# జనసేన గూటికి "గడల"...

- పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో చేరిన డాక్టర్ శ్రీనివాసరావు

**కొత్తగూడెం, జూన్ 3 ప్రభాతవార్త:**



తెలంగాణ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మాజీ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు జనసేన పార్టీలో చేరారు. బుధవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో గడల శ్రీనివాసరావుకి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... డాక్టర్ గడల శ్రీనివాసరావు కుటుంబంతో తమ కుటుంబానికి ఎంతో కాలంగా సన్నిహిత అనుబంధం ఉందన్నారు. ప్రజాసేవ పట్ల అంకితభావం, నిజాయతీ, పరిపాలనా దక్షత కలిగిన అధికారిగా డాక్టర్ గడల శ్రీనివాసరావు ప్రజల్లో విశేష గౌరవం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యుడిగా ప్రారంభమైన ఆయన సేవా ప్రస్థానం ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ స్థాయికి చేరుకోవడం ఆయన కృషి, నిబద్ధతకు నిదర్శనమన్నారు. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమాజ సేవను లక్ష్యంగా పెట్టుకుని రాజకీయాల్లోకి వస్తున్న డాక్టర్ గడల శ్రీనివాసరావును హృదయపూర్వకంగా జనసేన కుటుంబంలోకి ఆహ్వానిస్తూ, తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్ తో తన అనుబంధం మెగాస్టార్ చిరంజీవి ద్వారా ప్రారంభమైందని తెలిపారు. కాలక్రమేణా పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం, నిజాయతీ, ప్రజా సమస్యల పట్ల ఆయనకున్న నిబద్ధత తనను ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. తాను జనసేనలో చేరడం భావోద్వేగపూరిత నిర్ణయం కాదని, సమాజానికి మరింత విస్తృత స్థాయిలో సేవ చేయాలనే సంకల్పంతో తీసుకున్న ఆలోచిత నిర్ణయమని స్పష్టం చేశారు. యువతకు ఆశయాలను, దిశానిర్దేశాన్ని అందించే నాయకత్వం పవన్ కళ్యాణ్ గారిలో కనిపించిందని అన్నారు. ప్రస్తుత తరానికి విలువలతో కూడిన రాజకీయాలు అవసరమని, ఆ లక్ష్యంతో పనిచేస్తున్న జనసేన పార్టీ తనకు సరైన వేదికగా భావించానని తెలిపారు. ఇకపై జనసైనికుడిగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, తెలంగాణలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ప్రజాసేవే తన జీవిత లక్ష్యమని, ప్రభుత్వ సేవలో ఉన్నప్పుడు ఎలా అంకితభావంతో పనిచేశానో, ఇకపై ప్రజా జీవితంలో కూడా అదే నిబద్ధత, చిత్తశుద్ధితో ముందుకు సాగుతానని డాక్టర్ గడల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా వైద్య ఆరోగ్య రంగానికి చెందిన వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, ప్రజారోగ్య కార్యకర్తలు, యువత, మహిళలు, మేధావులు మరియు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ప్రభుత్వ సేవా కాలంలో అందించిన ప్రేమాభిమానాలు, ప్రోత్సాహం, సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఆకాంక్షించారు. అలాగే కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేయడంలో తనతో కలిసి పనిచేసిన మీడియా మిత్రులు, జర్నలిస్టులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టే తన భవిష్యత్ కార్యక్రమాలకు కూడా ఇదే సానుకూల సహకారం, ఆదరణ అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజ అభ్యున్నతి, యువత సాధికారత, మహిళల పురోగతి, ప్రజారోగ్య పరిరక్షణ మరియు ప్రజా సంక్షేమమే తన రాజకీయ ప్రయాణానికి ప్రధాన లక్ష్యాలని, ప్రజల ఆశీస్సులు, సహకారం తనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటాయని డాక్టర్ గడల శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# పోలవరం ముంపు ప్రాంతాల మీద సిడబ్ల్యుసికి వినతి పత్రం

- తెలంగాణా ప్రాంత ప్రజా ప్రయోజనాలు దెబ్బతింటే ఊరుకునేది లేదు
- బ్యాక్ వాటర్ అధ్యయనాన్ని తక్షణం నిర్వహించాలి
- మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ కు ప్రత్యేక భద్రత కల్పించాలి
- ముంపు గ్రామాలకు ప్రత్యేక ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి
- స్పెల్ వే సామర్థ్యాన్ని పునః సమీక్షించాలి
- నియోజకవర్గంలో కొత్త ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించాలి

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 03;**




పోలవరం ముంపు ప్రాంతాల మీద సిడబ్ల్యుసి(పోలవరం ప్రాజెక్టు అథారిటీ)కి పోలవరం ముంపు ప్రాంతంలో సమస్యల పట్ల స్థానిక ఐటిసి గెస్ట్ హౌస్ నందు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు పోలవరం ముంపు ప్రాంతం బాధితుల ప్రధాన డిమాండ్ల పై వినతి పత్రాన్ని సిడబ్ల్యుసి అధికారులకు అందచేశారు.ఇందులో భాగంగా 2022 లో గోదావరి నదికి వచ్చినటువంటి 36 లక్షల గరిష్ట వరద ప్రవాహాన్ని ప్రామాణికంగా తీసుకొని సమగ్ర బ్యాక్ వాటర్ అధ్యాయాన్ని తక్షణం నిర్వహించాలని,ఈ అధ్యయనాన్ని స్వతంత్ర,జాతీయ లేదా అంతర్జాతీయ గుర్తింపు నైపుణ్యం గల సంస్థలతో నిర్వహించాలని,ఈ విషయంపై ప్రభుత్వం పారదర్శకతతో వ్యవహరించాలని తెలిపారు.

**- తెలంగాణ ముంపు గ్రామాలకు ప్రత్యేక ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించాలి**

ఆంధ్రప్రదేశ్ లో అమలవుతున్న ప్యాకేజీ తో సమానంగా లేదా అంతకంటే మెరుగైన పునరావాస,పునర్నిర్మాణ నిర్మాణ ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయాలని, భూమి కోల్పోయిన రైతులు, గిరిజనులు,వ్యవసాయ కూలీలు వ్యాపారులకు ప్రత్యేక పరిహారం అందించాలన్నారు.పోలవరం ఆపరేషన్ రూల్ కర్వ్ ను సవరించి వరద కాలంలో ప్రాజెక్టులో గరిష్ట నీటిమట్టాన్ని నిల్వ చేయకుండా రన్ ఆఫ్ ది రివర్ విధానాన్ని అమలు చేయాలని జూలై నుండి అక్టోబర్ వరకు అవసరమైనప్పుడు తప్ప గేట్లను పూర్తిగా ఎత్తివేసి వరద ప్రవాహాన్ని నిరాటంకంగా దిగువకు విడుదల చేయాలని వారు కోరారు.అలాగే పోలవరం డిజైన్ మరియు స్పెల్ వే సామర్థ్యాన్ని పునః సమీక్షి ంచాలని,2022 వరదల అనుభవాలను పరిగణలోకి తీసుకొని సామర్థ్యాన్ని పరిశీలించాలని,36 లక్షల క్యూసెక్కుల వరదలు తట్టుకునే విధంగా అవసరమైన సాంకేతిక మార్పులు చేపట్టాలన్నారు. కిన్నెరసాని ముర్రేడు తదితర వాగులపై ప్రత్యేక అధ్యయనం చేయాలని, స్థానిక వాగులు గోదావరిలో కలవకుండా పరిస్థితులు శాస్త్రీయంగా పరిశీలించాలని,వాటి కారణంగా ముంపుకు గురవుతున్న గ్రామాలు వ్యవసాయ భూములకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.భద్రాచలం పట్టణానికి శాశ్వత వరద రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని,పినపాక నియోజకవర్గం లో కొత్త ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించాలన్నారు.

**- మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ కు ప్రత్యేక భద్రత కల్పించాలి**

దేశ రక్షణ, అను సంబంధిత రంగాలకు కీలకమైన మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ ను బ్యాక్ వాటర్ ప్రభావం నుండి రక్షి ంచేందుకు ప్రత్యేక కార్యాలయం ప్రణాళిక ప్రకటించాలన్నారు ఈ అంశంపై పిపిఎ శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని అన్నారు.గోదావరిలో భారీ స్థాయిలో డిసిల్టింగ్ పనులు చేపట్టాలన్నారు. భద్రాచలం నుండి పినపాక వరకు గోదావరి నది గర్భంలో పేరుకుపోయిన కూడికను తొలగించి, నదీ ప్రవాహ సామర్థ్యాన్ని పెంచి వరద ఒత్తిడిని తగ్గించాలన్నారు.తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్ని అమలు చేయరాదని,ఈ రక్షణ చర్యలు అన్నిటిని పోలవరం ప్రాజెక్టు కంపోజెంట్ లో చేర్చాలని,కర కట్టలు,పంపింగ్ స్టేషన్ లు,డీసిల్టింగ్,రక్షణ గోడలు, పునరావాస చర్యలు తదితర అన్ని పనులను పోలవరం ప్రాజెక్టు వ్యయంలో భాగంగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించాలని,పై డిమాండ్లను తప్పక అమలు చేయాలని లేని పక్షంలో తెలంగాణ ప్రజల ఆస్తుల రక్షణ కోసం ఎటువంటి ఆందోళనల కైన వెనకాడమని,తెలంగాణా ప్రాంత ప్రజల ప్రయోజనాలు దెబ్బతీసే ఏ చర్యకైనా వ్యతిరేఖమని, బిఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్య బద్ధంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ , మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి నాయకులు వెన్న అశోక్ కుమార్,కంచు గంట్ల వీరభద్రం,గొర్రె ముచ్చు వెంకటరమణ,శివ్వారపు డాక్టర్ బాబు బూర్గంపాడుమండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి,పార్టీ నాయకులు కర్రీ నాగేశ్వరరావు,భూక్య కృష్ణ, బొబ్బిలి దాసు, గోపికృష్ణ, రామకృష్ణ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**పినపాక, ప్రభాతవార్త, జూన్ 03:**



చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీలో 12 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని స్థానిక సర్పంచ్ సనప అనితతో కలిసి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలకు ఆరోగ్యం,మెరుగైన విద్య,పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో చిన్నారులు, గర్భిణీలు,బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయని తెలిపారు.పిల్లల ఆరోగ్యం,విద్య, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు మహిళా,శిశు సంక్షేమ రంగాలకు సైతం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామనాథం,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ రమేష్,సిడిపిఓ జయలక్ష్మి మ్మ,స్థానిక అంగన్వాడి టీచర్ జయ,సర్పంచులు, ఉపసర్పంచులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణపై అటవీశాఖ బైక్ ర్యాలీ

**పినపాక,ప్రభాతవార్త,జూన్ 03:**




మండల పరిధిలోని ఇ బయ్యారం అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీ చేపట్టామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహలత తెలిపారు.అటవీశాఖ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఇ బయ్యారం క్రాస్ రోడ్,ఉప్పాక బ్రిడ్జి వరకు,అనంతరం పినపాక జూనియర్ కళాశాల వరకు ర్యాలీ కొనసాగించామని తెలిపారు.ర్యాలీ సందర్భంగా అటవీశాఖ అధికారులు,సిబ్బంది అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వృక్ష సంపద పెంపుదలపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ అడవులు ప్రకృతి సమతుల్యతకు మూలాధారమని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించడం వలన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.అటవీ సంపదను కాపాడటం వన్యప్రాణులు,జీవ వైవిధ్యం రక్షించబడతాయని వివరించారు.కార్యక్రమంలో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు మాధవి,వెంకటేశ్వర్లు, అటవీశాఖ సిబ్బంది పాల్గొని పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీకి స్థానిక ప్రజలు.కార్యక్రమంలో స్థానిక ఆటవిశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థికసాయం అందించిన మున్నూరు కాపు సంఘం

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 03:** అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామంలో ఇటీవల జెట్టి పూలమ్మ అనే మహిళ వడదెబ్బ కారణంగా మరణించడంతో వారి దశదిన ఖర్చుల నిమిత్తం బుధవారం అశ్వాపురం మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యం లో 10,700 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమం లో కాపు సంఘం అధ్యక్షుడు కమటం వెంకటేశ్వరరావు ,గౌరవ అధ్యక్షులు ఆస శ్రీనివాసరావు,యువజన సంఘం అధ్యక్షుడు పర్వత నరేష్ మరియు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



# విద్యా సంస్థల బస్సులకు ఫిట్‌నెస్ లేకుంటే సీజ్ చేస్తాం

- విద్యా సంస్థల బస్సులకు ప్రత్యేక నిబంధనలు తప్పనిసరి
- భద్రాచలం ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 03:**

విద్యా సంస్థల బస్సులకు ఫిట్‌నెస్ లేకుంటే సీజ్ చేస్తాం అనిభద్రాచలం యూనిట్ కార్యాలయం ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య అన్నారు. ఆయన బుధవారం భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆధ్వర్యంలో మణుగూరు స్నేహ గార్డెన్స్‌లో మణుగూరు డివిజన్ పరిధిలోని విద్యా సంస్థల యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షులు అరవింద్ కుమార్ అధ్యక్షతన, యాజమాన్యం ప్రతినిధులు,స్కూల్ బస్సు డ్రైవర్లు, సహాయకులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు తల్లిదండ్రుల ఆశలు, దేశ భవిష్యత్తు అని, వారి భద్రతను కాపాడాల్సిన బాధ్యత విద్యా సంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లు, సహాయకులతో పాటు రవాణా శాఖపై కూడా ఉందని అన్నారు. విద్యా సంస్థలకు చెందిన ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్లపై నడిపితే చట్టపరమైన చర్యలతో పాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.డ్రైవర్ మైండ్‌సెట్ సరిగ్గా ఉంటే అనేక ప్రమాదాలు నివారించవచ్చు అన్నారు. రోడ్డు ప్రమాదాలకు కేవలం వాహనం లేదా రోడ్డు పరిస్థితులు మాత్రమే కారణం కాదని, చాలావరకు డ్రైవర్ మైండ్‌సెట్ కూడా ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా డ్రైవర్ తన మానసిక స్థితిని సమతుల్యంగా ఉంచుకొని, రోడ్డు పరిస్థితులు, వాతావరణ పరిస్థితులు, వాహనం కండిషన్, ఆరోగ్య పరిస్థితి, వ్యక్తిగత అలవాట్లు, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని సరైన నిర్ణయాలు తీసుకుంటే అనేక రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, నిద్రమత్తులో వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, కోపం, ఆందోళన లేదా ఇతర ఆలోచనలతో వాహనం నడపడం, అతివేగంగా ప్రయాణించడం వంటి అంశాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయని అన్నారు. డ్రైవర్ అప్రమత్తత, ఓర్పు, క్రమశిక్షణ బాధ్యతాయుతమైన నిర్ణయాల ద్వారా తన ప్రాణాలతో పాటు తోటి ప్రయాణికుల విలువైన ప్రాణాలను కూడా కాపాడగలడని అన్నారు.విద్యా సంస్థల బస్సులకు ప్రత్యేక నిబంధనలు తప్పనిసరి అన్నారు.విద్యార్థుల భద్రత దృష్ట్యా ప్రతి విద్యా సంస్థ బస్సు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రతినిధులు జి. మధు సూదన్ రెడ్డి, యూసఫ్ షరీఫ్, ప్రతాప్ రెడ్డి,ఐజాక్ థామోస్,శ్రీనివాస్,చంద్ర మోళి,సంపత్ రెడ్డి, జానిమియా ఖాన్,రామన్ రెడ్డి,నరేందర్ డ్రైవర్లు, సహాయకులు, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టేకుల గుంపు గ్రామాన్ని సందర్శించిన కోరం సురేందర్

**- కల్వర్టు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ..**

**టేకులపల్లి, ప్రభాతవార్త:**
టేకులపల్లి మండలంలచ్చగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని టేకులగుంపు గ్రామంలో కోరం సురేందర్ సందర్శించి గ్రామస్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు అక్కడి ప్రజలు వారి ప్రాంతంలో కల్వర్ట్ నిర్మాణం అవసరమని గ్రామస్థులు కోరారు సమస్యపై స్పందించిన కోరం సురేందర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను వారికి వివరించి వీలైనంత త్వరలో కల్వర్ట్ మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో లచ్చగూడెం సర్పంచ్ వెంకటేశ్వర్లు కోయగూడెం సర్పంచ్ సుభాష్ చంద్ర బోస్ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కలెక్టర్‌కు టీయుసిఐ కృతజ్ఞతలు

**ఇల్లందు అర్బన్, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్,టియుసిఐ అనుబంధంఆధ్వర్యంలో ఇల్లందు జూన్ 3 ఎల్లన్న విజ్ఞాన భవనంలో మున్సిపల్ పర్మినెంట్ కార్మికుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీలో పనిచేస్తున్నా పారిశుధ్య కార్మికులు ఇటీవల కొత్తగూడెం పాల్వంచకు ట్రాన్స్ఫర్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు కార్మికుల ఆరోగ్య ఇతర సమస్యల విషయంలో విజ్ఞప్తి చేయడం వలన కలెక్టర్ సానుకూలంగా స్పందించి బదిలీలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాణి రమణ యశోద అరుణ కోటీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## పొన్నం ప్రభాకర్ ఇంటి ముట్టడిని ఖండించిన బీసీ గౌడ సంఘం

ఇల్లందు అర్బన్, జూన్ 3, ప్రభాతవార్త:



తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసాన్ని జనసేన నాయకులు, కార్యకర్తలు ముట్టడించడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని బీసీ గౌడ సంఘం ఇల్లందు మండల శాఖ ఖండించింది.సంఘం నాయకులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణ పర్యటనకు అనుమతి విషయంలో తలెత్తిన వివాదాన్ని రాజకీయంగా మలచడం సరికాదన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలను ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధులు ఖండించారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనవసర వివాదాలు సృష్టించడం రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు. బీసీ వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ ఇంటిని ముట్టడించడాన్ని తెలంగాణలోని బీసీ సామాజిక వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీకి ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని, ప్రజలే తుది తీర్పు ఇస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపగాని రాజు, బంధం నాగయ్య, పొన్నం రమేష్, బజారు ఆంజనేయులు, కొప్పుల శ్రీనివాస్, మారగాని శ్రీనివాస్, బజారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డిపెండెంట్ ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలి: ఏఐటీయూసీ

**- సింగరేణి జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ధర్నా**

**ఇల్లందు అర్బన్, జూన్ 3, ప్రభాతవార్త:**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో విధులు నిర్వహిస్తూ మరణించిన లేదా వైద్య కారణాలతో ఉద్యోగ విరమణ చేసిన కార్మికుల ఆధారితులకు పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఇల్లందు జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కె.సారయ్య, ఎండీ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల త్యాగాలతో సంస్థ అభివృద్ధి చెందిందని, మరణించిన కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించడం యాజమాన్యం బాధ్యత అని అన్నారు. ఏడాదికిపైగా పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఫైళ్లను పరిష్కరించకుండా జాప్యం చేయడం వల్ల అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మెడికల్ ఫిట్‌గా అర్హత పొందిన డిపెండెంట్ అభ్యర్థులకు వెంటనే నియామక ఉత్తర్వులు జారీ చేయాలని, సమస్యను ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్యకు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## కుంజా వెంకటేష్ కుటుంబానికి గ్రామస్థుల ఆర్థిక సాయం

**- దశదిన కర్మల ఖర్చుల కోసం రూ.10 వేల అందజేత**

**ములకలపల్లి , జూన్ 3 ప్రభాతవార్త :**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుంజా వెంకటేష్ కుటుంబానికి ముత్యాలంపాడు గ్రామస్థులు, యువకులు అండగా నిలిచారు. వెంకటేష్ దశదిన కర్మల నిర్వహణ కోసం అవసరమైన ఖర్చుల నిమిత్తం బుధవారం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు.గ్రామానికి చెందిన పొడియం శ్రీను మడివి రాంబాబు కుంజా రాంబాబు, తాటి ప్రవీణ్, విరాళాలు అందజేసి ఈ సహాయ కార్యక్రమంలో ముందుండగా, మడకం శ్రీను, పొడియం వెంకటేష్, కీసరి వెంకటేష్, తాటి లక్ష్మణ్, తాటి మాధవరావు తదితర యువకులు చొరవ తీసుకుని విరాళాలను సేకరించి కుటుంబానికి అందించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, కష్టసమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తమ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకున్న గ్రామస్థులు, యువకులకు వెంకటేష్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుంజా భీముడు,కుంజా పండు, ఈసం బుడ్డి, పొడియం వంశీ, తాటి రాముడు, తాటి బాబురావు తదితరులు ఉన్నారు.

# ఇల్లందు అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక దౌత్యం

**- ప్రత్యేక నిధులు - మృత ఉద్యోగుల కుటుంబాలకు ఉద్యోగాల కోసం హైదరాబాద్‌లో వినతి**

**- మంత్రి పొంగులేటి, రాజ్యసభ సభ్యుడు నరేందర్ రెడ్డిని కలిసిన కోరం కనకయ్య**

**ఇల్లందు, జూన్ 3, ప్రభాతవార్త:**
ఇల్లందు పట్టణ సమగ్రాభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక చొరవతో ముందుకు సాగుతున్నారు. మున్సిపాలిటీకి భారీ స్థాయిలో ప్రత్యేక నిధులు సాధించడంతో పాటు మృతి చెందిన మున్సిపల్ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లో కీలక నేతలను కలిసి వినతిపత్రాలు అందజేశారు.తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేమ్ నరేందర్ రెడ్డిని ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి ఇల్లందు మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, వీధిదీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పట్టణ ప్రజలకు మెరుగైన పురపాలక సేవలు అందించేందుకు అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఇల్లందు పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఆరుగురు ఉద్యోగుల కుటుంబాల పరిస్థితిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి, వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించాలని కోరారు.ఇల్లందు ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ నిధులు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్, మిత్ర డానియల్, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, 20వ వార్డు కౌన్సిలర్ యండి జాఫర్, కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు




**అశ్వారావుపేట రూరల్, జూన్ 3 ప్రభాతవార్త:**

సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు బుధవారం స్థానిక శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరుగుతున్న రాజకీయ శిక్షణా తరగతులలో భాగంగా "తొలిరోజు "మతోన్మాద కార్పొరేట్



రాజకీయాలు" అంశంపై వారు బోధించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్, పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత విభజన రాజకీయాలు పెరిగి ప్రజలను ఉన్మాదం వైపు నడిపిస్తున్నాయని విమర్శించారు. ప్రజల రోజువారీ సమస్యలను పక్కనబెట్టి మతాన్ని సెంటిమెంట్‌గా ఉపయోగించి విద్వేష రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్న పాలకులు, దేశం కోసం భరించాలని నీతిసూక్తులు చెప్పడం సమంజసం కాదన్నారు. ప్రజా సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాల్సిన ప్రధానమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ప్రవచనాలు చెప్పడం సరైన విధానం కాదని విమర్శించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న యుద్ధాల ప్రభావంతో ఇంధన ధరలు పెరుగుతున్నప్పటికీ, అమెరికాతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వం యుద్ధం ఆపాలని కూడా కోరలేదని అన్నారు. అమెరికా ప్రయోజనాల కోసం భారత సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని,ఖ్యానిస్టులు మరింత చురుకుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పోరాటాల ద్వారానే మత విభజన రాజకీయాలకు చెక్ పెట్టగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, చిరంజీవి నాయుడు, పిట్టల అర్జున్, మోరంపూడి శ్రీనివాస్, ముదిగొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కష్టాలు పరిష్కారం



**దమ్మపేట, జూన్ 3 ప్రభాతవార్త:**

మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో గత కొన్ని రోజులుగా ఇక్కడి త్రాగునీటి మోటార్ పంపు పాడవటంతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం వార్డు సభ్యులు బుబత్తుల శివ నాగరాజు దృష్టికివచ్చింది. సమస్య తీవ్రతను తెలుసుకున్న శివ నాగరాజు వెంటనే స్పందించి, పాత మోటారు స్థానంలో కొత్త మోటారును తెప్పించి, పంచాయతీ సిబ్బందితో దగ్గరుండి అమర్చారు. మోటార్ పునరుద్ధరణ జరగడంతో నీటి సరఫరా యధావిధిగా సాగింది. చాలా రోజుల నుంచి పడుతున్న నీటి కష్టాలు తీరడంతో స్థానిక గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి, తమకు తాగునీటి ఇబ్బంది లేకుండా చేసిన వార్డు సభ్యులు బుబత్తుల శివ నాగరాజు కి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బేతం రుక్మిణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావు రఘు, దొడ్డ లక్ష్మణరావు, ఈడ వెంకట్రావు, నక్క అప్పారావు, దొడ్డ నరేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టండి



**దమ్మపేట రూరల్ జూన్ 3 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని దమ్మపేట బిజెపి నాయకులు తంబళ్ల రవి విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో విద్యుత్ సిబ్బంది చాలా తక్కువగా ఉన్నారని వెంటనే సిబ్బందిని నియమించాలన్నారు. నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం వలన ఎండ తీవ్రతకు సామాన్య ప్రజలు, వ్యాపారస్తులు, చంటి పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించినందుకు ప్రజలు చీకట్లో మగ్గుతున్నారని,కరెంటు అంతరాయంతో ప్రజలు ఇబ్బందులు పడితే విద్యుత్ ఆఫీసును ముట్టడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఉడతనేని విశ్వేశ్వరరావు, దారా మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం నేపథ్యంలో ముందస్తు చర్యలు




**దమ్మపేట, జూన్ 3 ప్రభాతవార్త:**

దమ్మపేట పంచాయతీ పరిధిలో వర్షాకాలం దృష్ట్యా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలలో భాగంగా బుధవారం 3,4 వార్డులలో సర్పంచ్ పగడాల రాంబాబు రమాదేవి పాలకవర్గంతో కలిసి పర్యటిచారు. రోడ్ల పై నీరు నిలిచే ప్రదేశాలను గుర్తించి తీసుకోవాల్సిన చర్యలు, మురుగునీటి కాలువలలో అడ్డుగా వేసిన వాటిని తొలగించాలి అని సంబంధింత ఇంటి యజమానులకు తెలియజేశారు. సిమెంట్ రోడ్డు అంచుకు డ్రైనేజ్ పై కంచెలు వేసినవారికి తొలగించాలని, పాడుబడ్డ ఇండ్లలో నుండి పాములు వస్తున్నాయి అని వచ్చిన పిర్యాదులు మేరకు శిథిలావస్థలో ఉన్న ఇండ్లను తొలగించాలని, ఖాళీ ఇండ్ల స్థలాలలో చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించాలని, మురుగు నీరు వెళ్ళకుండా ఇండ్ల ముందు ర్యాంప్ లు తీయాలని, పెన్షన్ రానివారు అప్లై చేసుకోవాలని, పెన్షన్ తీసుకునే వారు లైవ్ ఫోటో దిగాలి అని తెలియజేశారు. తదనంతరం బంజారా కాలనీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట లో పాల్గొన్నారు. తప్పనిసరిగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి అని అవగాహన కల్పించారు. తదనంతరం నెమలిపేట ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనంతకుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్య కల్యాణం నిర్వహించిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట అర్బన్, జూన్ 3 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో స్వామివారి దివ్యకల్యాణంలో పాల్గొన్నారు. బుధవారం దేవాలయంలో రాములోరిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దివ్యకల్యాణ మీజుతిత్సవంలో కుటుంబ సభ్యులతో కలిసి భక్తిప్రపక్తులతో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు జరిపారు. ఈ క్రమంలో అర్చకులు వేదాశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.




## దమ్మపేట ఎస్‌బిఐ ఏటీఎంకు గ్రహణం!!

### తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు, వ్యాపారస్థులు!

### నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న బ్యాంక్ అధికారులు

**అత్యవసరాల కోసం నగదు దొరకక వినియోగదారుల అవస్థలు!!**






**దమ్మపేట, జూన్ 3 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దమ్మపేటలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఏటీఎం సేవల నిలిపివేతతో స్థానిక ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత పది రోజులుగా ఈ ఏటీఎం సాంకేతిక కారణాల వల్ల పనిచేయకపోవడంతో నగదు ఉపసంహరణ కోసం వచ్చే వినియోగదారులు తీవ్ర నిరాశతో వెనుతిరుగుతున్నారు. సాధారణ ప్రజల నుండి వ్యాపారుల వరకు అందరికీ కష్టాలు: దమ్మపేట పరిసర ప్రాంతాల్లో ఎస్బీఐ ప్రధాన బ్యాంక్ కావడంతో నిత్యం వందలాది మంది ఇక్కడికి వస్తుంటారు. అయితే ఏటీఎం సేవలు నిలిచిపోవడంతో సాధారణ ప్రజలు, రైతులు, వ్యాపారులతో పాటు వివిధ కార్యక్రమాల నిమిత్తం అత్యవసరంగా నగదు అవసరమైన రాజకీయ నాయకులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిజిటల్ లావాదేవీలు అందుబాటులో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అనేక అవసరాలకు నగదు తప్పనిసరి కావడంతో అందరూ అల్లాడిపోతున్నారు. బ్యాంక్‌లో నగదు తీసుకోవాలని వెళ్తుంటే కేవలం రూ.10వేలు మాత్రమే ఇస్తున్నారని పలువురు వాపోతున్నారు. పట్టించుకోని బ్యాంక్ యాజమాన్యం: ఏటీఎం పనిచేయడం లేదనే విషయాన్ని పలుమార్లు బ్యాంక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిసారీ ఏదో ఒక సాకు చెబుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప, సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం లేదని ఆరోపిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో దూర ప్రాంతాల్లో గల ఎటీఎంలను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో కీలకమైన ఈ ఏటీఎం సమస్యపై బ్యాంక్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ఏటీఎంను పునరుద్ధరించాలని దమ్మపేట ప్రజలు, ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



**దమ్మపేట రూరల్ జూన్ 3 ప్రభాతవార్త**

:తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ మంత్రి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో దారా యుగంధర్, గాజుబోయిన ఏసుబాబు, బుడే, అబ్దుల్ జిన్నా, పెద్ద గొల్లగూడెం సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు ధారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, రూప రాంబాబు, తాళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చెయ్యి కోల్పోయిన

# చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**పి ఓ డబ్ల్యు ,పి వై ఎల్ డిమాండ్**

వైరా రూరల్ జూన్ 3 (ప్రభాతవార్త)



వైరా మండలం పుణ్య పురం గ్రామానికి పి ఓ డబ్ల్యు పి వై ఎల్ ఖమ్మం జిల్లా కమిటీ బృందం ప్రభుత్వ ఆసుపత్రిలో చెయ్యి కోల్పోయిన చిన్నారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శ సిహెచ్ శిరోమణి ,పి వై ఎల్ జిల్లా కార్యదర్శి జె. భరత్ మాట్లాడుతూ, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది విధి నిర్వహణలో చేసిన నిరక్ష ్యం ఓ పసివాడి జీవితం పాలిట శాపమైంది వారు విమర్శించారు. వైద్య సిబ్బంది నిరక్ష ్యం వల్ల ఓ పసికందు చేతికి ఇన్ఫెక్షన్ జరిగి చివరికి ఆ చెయ్యిని మోచేయి వరకు పూర్తిగా తొలగించడం అత్యుత్త బాధాకరమైన విషయమని, ఈ విషయంలో అధికారులు తూతూ మంత్రంగా కమిటీలు వేసి కాలయాపన చేయడమే తప్ప దీనికి కారణమైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రజలకు ప్రభుత్వ ఆస్పటల్ అంటే నమ్మకం కలిగించాలి తప్ప ఇలాంటి ఘటనలు జరిగితే గతంలో నేను రాను కొడుకు సర్కారు దావకాన కన్నా నానుడి ఈ సందర్భంగా అర్థమవుతుందని వారు అన్నారు, జిల్లా కలెక్టర్ వెంటనే నష్టపరిహారం ఆ కుటుంబానికి చెల్లించాలని దీనికి కారణమైన వైద్యులపై వెంటనే చర్యలు తీసుకొని ప్రజలకు భరోసా కల్పించాలని వారి డిమాండ్ చేశారు. ఇదే కాదు ప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకు ఘటన జరుగుతున్న సూపర్డెంట్ గాని అధికారులు కానీ పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రజలు రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. ఈ సంఘటనను. పి ఓ డబ్ల్యు. పి వై ఎల్ తీవ్రంగా ఖండిస్తున్నామని. తలపాటి రేణుక సత్య కాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని. ఆ చిన్నారికి వైద్య సౌకర్యాలు అందించాలని. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల గుండ్ల శిరోమణి. ప్రగతిశీల యువజన సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి జక్కుల భరత్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు. జిల్లా ఉపాధ్యక్షురాలు టీ ఝాన్సీ. జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేనిశోభ. పి వై ఎల్ జిల్లా నాయకులు జి అశోక్, టి యు సి ఐ జిల్లా నాయకులు ఎస్కె లాల్మియా తదితరులు పాల్గొన్నారు.




## ఈరోజు నుండి గ్రామ సభలు షెడ్యూలు ప్రకటించిన ఎంపిడిఓ

వైరా టౌన్ జూన్ 3 (ప్రభాత వార్త)



వైరా మండల పరిధిలోని ఉన్నటువంటి అన్ని గ్రామాల్లో వ్యవసాయం, విద్య,వేసవి కాలం ఏర్పాట్లు, వన మహోత్సవం, రుతుపవనాల రాక సందర్భంగా తగిన ఏర్పాట్లు, డిజాస్టర్ మేనేజ్ మెంట్ తదితర కార్యక్రమాలతో కూడిన అంశాలపై గ్రామ పంచాయతీ లలో 4 వ తేదీ ఉదయం నుండి ఈ నెల 10 వ తేదీ వరకూ అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ సక్రియా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4 వ తేదీన అష్ణ గుర్తి,దాచాపురం,గన్నవరం,గొల్లపూడి సిరిపురం (కె జి), స్టేజి పినపాక, 6 వ తేదీ గరికపాడు,గొల్లెనపాడు,పాలడుగు, పుణ్యపురం, 8 వ తేదీ గోవిందాపురం,కొండకుడిమ,లక్షీ ్మపురం, రెబ్బవరం, తాటిపూడి, వల్లాపురం,10 వ తేదీ ఖానాపురం, కోస్టాల, విప్పలమడక గ్రామాలలో గ్రామ సభలు జరుగుతాయని, ఆయా గ్రామాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ సమస్యల పై చర్చించాలని ఎంపిడిఓ సక్రియా ప్రకటించారు.

## వర్షాకాలం ముందస్తు చర్యలు తీసుకోవాలి

**అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం**

**పల్లి భాగ్యశ్రీ.**

ఏన్కూరు, జూన్ 03, ప్రభాత వార్త :



వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో క్షేత్ర స్థాయిలో అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పల్లి భాగ్యశ్రీ సూచించారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భాగ్యశ్రీ మా ట్లాడుతూ..గ్రామాలలోని మురుగునీరు రోడ్లపై చేరకుండా చూసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆమె ఆదేశించారు.వరద ముంపు ప్రమాదాల నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆమె ఆదేశించారు.గ్రామాలలో కలుషిత నీటిని నివారించేందుకు అన్ని నీటి ట్యాంకులను శుభ్రపరచి..క్లోరినేషన్ తప్పని సరి చేయాలని ఆమె అన్నారు.దోమలు..వ్యాధులు ప్రబల కుండా ప్రతి గ్రామపంచాయతీలో బ్లీచింగ్ పౌడర్..సున్న ము నిల్వలను అందుబాటులో ఉంచాలని ఆమె అన్నారు.రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి..నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.వర్షాలు..ఈదురు గాలుల సమయంలో విద్యుత్ స్తంభాలు..ట్రాన్స్ ఫా ర్మర్లకు దూరంగా ఉండేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు.గాలి దుమారాలకు అధికారుల అ ప్రమత్తంగా ఉండి వెంటనే చర్యలు చేపట్టే విధంగా చూడాలని ఆమె అన్నారు.సీజనల్ వ్యాధులపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ జీవీఎస్ నారాయణ,ప్రభుత్వ ప్రాథమిక వైద్యా ధికారి నాగమణి,పంచాయతి రాజ్ ఏ ఈ సూర్యనారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు, మండల విస్తరణ అధికారులు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు,ఉపసర్పంచులు,పంచాయతీ కార్యదర్శు లు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముచ్చర్ల సర్పంచ్ లూసీ

కామేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ బుధవారం నూతన వధూవరులను ఆశీర్వదించారు.లాల్య తండా గ్రామం లో గుగులోత్ సునీతశ్రీను దంపతుల ఏకైక కుమార్తె వివాహానికి హాజరై మోనిక దిలీప్ నూతన దంపతులను ఆశీర్వదించటం జరిగింది.

## అపరిచిత వ్యక్తుల వద్ద రైతులు విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దు

**నకిలీ విత్తనాల పట్ల తస్మాత్ జాగ్రత్త**

**నాణ్యమైన విత్తనాలను లైసెన్సు కలిగిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలి**

**కామేపల్లి ఏవో బి.తారా దేవి**

కామేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త:




అపరిచిత వ్యక్తుల వద్ద రైతులు విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దే వి కోరారు.కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు ఏవో పలు సూచనలు చేశారు.నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉం డాలని,పంట అవశేషాలను కాల్చకుండా భూమిలోకి కలిపి వేసుకోవాలని కోరారు.ధరిత్రి బచావో అభియాన్ కింద నిగ్రాని సమితిల ఏర్పాటు పై రైతులకు అవగాహన కల్పించి చైతన్యపరిచారు.అనంతరం రైతు వెంకట బిక్షం పొలం సందర్శన చేసి ఫార్మ్ యార్డ్ మెన్యుర్ ( పశువుల పెంట) వేసిన పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు.ప్రతి రైతు ఎకరానికి మూడు నుంచి నాలుగు టన్నుల పశువు లపెంట వేసుకున్నట్లయితే సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తద్వారా రసాయనిక ఎరువులకు అయ్యే ఖర్చు తగ్గిం చుకోవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జి.దీపక్ రెడ్డి,బి.భాస్కర్,శ్రీకాంత్, సర్పంచ్ పి.నాగమణి, ఉపసర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కె.విక్రమ్, రైతులు సామ మోహన్ రెడ్డి, సామ సంపత్ రెడ్డి, కాలసాని వెంకట బిక్షం, అనంతుల రమే ష్ ,అనంతుల రాజశేఖర్, కోరమ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఈరోజు వైరా వ్యవసాయ మార్కెట్ నందు గ్రామసభ నిర్వహణ

**6, 9 వార్డులకు సంబంధించిన పలు సమస్యలపై చర్చలు**

వైరా టౌన్ జూన్ 3 (ప్రభాతవార్త)

వైరా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6, 9 వార్డు లకు సంబంధించి గ్రామ సభ నిర్వహిస్తున్నారు.ఈ గ్రామ సభలో వైరా మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు పాల్గొంటున్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు జరిగిన పనుల సమస్యల పరిష్కారంతోపాటు ఇంకా జరగవలసిన పనుల పరిష్కారం గురించి ప్రజలతో నేరుగా చర్చించి చర్చించడం జరుగుతుంది. ప్రజలు వారి కి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం గ్రామసభను సద్వినియం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తెలిపారు.

## వైరా గాంధీ చౌక్ లో షాపింగ్ కాంప్లెక్స్ గాంధీ విగ్రహం పరిశీలించిన కమిషనర్

వైరా టౌన్ జూన్ 3 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలో గాంధీచౌక వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ తో పాటు వెనుక భాగంలో ఉన్న గాంధీ విగ్రహాన్ని మున్సిపల్ కమిషనర్ మేడూరు రామచంద్ర రావు పరిశీలించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపమురళీకృష్ణ ,12వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత, మున్సిపల్ మాజీ స్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పాల్గొన్నారు.



# మెడికల్ ఫిట్ అయిన వారసులకు నియామక పత్రాలు ఇవ్వాలి...

**- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏరియా జీఎం**

**కార్యాలయం ఎదుట భారీ ధర్నా ముట్టడి..**



**సత్తుపల్లి జూన్ 3 ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థలో మెడికల్ ఫిట్‌గా అర్హత సాధించిన డిపెండెంట్ వారసులకు వెంటనే నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నాముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగాల కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వారసులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కార్యదర్శి సముద్రాల సుధాకర్మాట్లాడుతూ, ఉద్యోగంలో ఉన్న సమయంలో అనారోగ్యం, ప్రమాదాలు లేదా ఇతర కారణాల వల్ల సేవలను కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఉపాధి భరోసా కల్పించాలనే లక్ష్యంతో డిపెండెంట్ ఉద్యోగ విధానం అమలులోకి వచ్చిందన్నారు. అయితే మెడికల్ పరీక్షల్లో అర్హత సాధించి, అన్ని విధాలుగా ఎంపిక ప్రక్రియ పూర్తిచేసుకున్నప్పటికీ వందలాది మంది వారసులు ఉద్యోగాల కోసం నెలల తరబడి, కొన్ని సందర్భాల్లో సంవత్సరాల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. కుటుంబ పోషణ, పిల్లల విద్య, వైద్య ఖర్చులు, అప్పుల భారం వంటి సమస్యలతో అనేక కుటుంబాలు తీవ్రఇబ్బందులు పడుతున్నాయనిపేర్కొన్నారు. కార్మికుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చెప్పుకునే సింగరేణి యాజమాన్యం ఈ సమస్యను అత్యంత మానవతా దృక్పథంతో పరిశీలించి వెంటనే నియామక ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధి, లాభాల సాధనలో కార్మికుల కృషి కీలకమని, అలాంటి కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయడం యాజమాన్యం బాధ్యత అని అన్నారు. మెడికల్ ఫిట్ అయిన ప్రతి డిపెండెంట్‌కు ఎలాంటి జాప్యం లేకుండా నియామక పత్రాలు అందజేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సుధాకర్ కోరారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం నాయకులు సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యను సానుకూలంగా పరిశీలించిన జీఎం, మెడికల్ ఫిట్ డిపెండెంట్ల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు డి. భీమయ్య, ఆర్. భరణి, జి. నరసింహారావు, ఎ. కిషోర్ కుమార్, డి. ప్రసాద్, టి. ఉపేంద్రాచారి, వి. వినయ్ కుమార్, బి. సుధాకర్, వి. భద్రు, బి. మధుకుమార్, భరత్ శ్రీను, నరేందర్, సుశీల్ కుమార్, రామకృష్ణ, ఎం. రాజు, బి. బన్ను, కె.వి. రమణ, నజర్, యాకూబ్, రాంబాబు, కృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న మెడికల్ ఫిట్ వారసులు, వారి కుటుంబ సభ్యులు హాజరై ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో మొక్కలు నాటిన డిఎం లక్ష్మీనారాయణ...



**సత్తుపల్లి జూన్ 3 ప్రభాతవార్త:**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు ప్రణాళిక కార్యక్రమంలోభాగంగాఉన్నతాధికారుల ఆదేశానుసారం సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో బుధవారం డిఎం గురుజాల లక్ష్మీనారాయణ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణాన్నిపరిరక్షించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశానుసారం సత్తుపల్లి డిపో పరిధిలో సత్తుపల్లి తో పాటు అన్ని బస్టాండ్లలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పర్యావరణహితం కోరే ప్రతి ఒక్కరూ మొక్కలు ఒక మొక్క చొప్పున నాటినట్లయితే పర్యావరణాన్ని కాపాడుకున్న వాళ్ళం అవుతామని అన్నారు. మొక్కలు నాటే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సత్తుపల్లి డిపో పరిధిలోని అశ్వరావుపేట, కల్లూరు, వి ఎం బంజర బస్టాండ్లలోనీ ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటే విధంగా ప్రణాళికల సిద్ధం చేసినట్లు డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, ఎల్ హెచ్ కాంతారావు, టీ ఐ త్రీ లు ఆనందం, జాక బ్, ఏడీసీ విజయ్ కుమార్, డి ఐ ప్రభాకర్, వి బి ఓ కిన్నెర. ఆనందరావు, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, రాంబాబు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన ఆంధ్ర మంత్రి కొండపల్లి...



**సత్తుపల్లి జూన్ 3 ప్రభాతవార్త:** సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామానికి చెందిన గుళ్లపల్లి లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు సంతానం. ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిన్న పరిశ్రమల(సేర్ప్) శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బుధవారం సిద్ధారం గ్రామంలోనిగుళ్లపల్లి లక్ష్మీనారాయణ స్వగృహానికి వచ్చి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మంత్రి నివాళులర్పించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వద్ద వ్యక్తిగత పి ఆర్ ఓ గా పని చేస్తున్న గుళ్లపల్లి వెంకటేష్ ను తన తండ్రి లక్ష్మీనారాయణ ఎలా చనిపోయారు తదితర ఆరోగ్య వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యం చెప్పారు. మంత్రితోపాటు తెలుగుదేశం పార్టీ అనుబంధ తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు భాస్కరరావు, తెలుగుదేశం నాయకులు బొంతు శ్రీనివాసరావు, మోరంపూడి రవి ,వడ్లపూడి వేణు, నిమ్మగడ్డ సత్యనారాయణ, కోట సత్యనారాయణ, కంచర్ల వెంకటేశ్వరావు ,తదితరులు పాల్గొన్నారు.

# మర్లపాడు డిసిసిబి బ్యాంక్ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు



**వేంసూర్, జూన్ 3, ప్రభాతవార్త:**
వేంసూరు మండలం లోని మర్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, డిసిసిబి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసి చైర్మన్ దోమ. ఆనంద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల. నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి దయానంద్ కి, రైతులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సొసైటీ సిబ్బందికి, గోదాంల ఇన్చార్జ్ రోజా రాణి, సిబ్బంది ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాసర్ల. చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహన్ రావు, కరుణాకర్ రెడ్డి, వేంసూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మొహమ్మద్. ఫక్రుద్దీన్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్లు రజిత, మర్లపాడు కందుకూరు అడసర్లపాడు మేనేజర్ల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




# నేటి నుండి 10వ తేదీ వరకు మున్సిపాలిటీలోని వార్డుల్లో గ్రామసభలు..

**- కౌన్సిలర్ సమావేశంలో కమీషనర్ నరసింహ...**

**సత్తుపల్లి జూన్ 3 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాప్రాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని నాలుగో తేదీ నుంచి పదో తేదీ వరకు 23 వార్డులలో రోజుకిఆరువార్డుల చొప్పున కౌన్సిలర్ ఆధ్వర్యం లో సభలునిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ కె నరసింహ కౌన్సిలర్లకు అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లతో, అధికారులతో బుధవారం జరిగిన సమావేశం అనంతరం వివరాలను కమిషనర్ నరసింహపత్రికలకు విడుదల చేశారు. గురువారం నుండి ఈ వార్డులలో సభల ప్రారంభం కానున్నాయి. తొలి రోజుఈ వార్డులలో 5,15, 16, 18, 21, 22, వార్డులలో సభలు నిర్వహించుకున్నారు. 6 వ తేదీ 1,2,3,4, 19,20, వార్డులలో సభలు నిర్వహించాలి. 8 వ తేదీన 6, 7 ,10 ,14,17,23, వార్డో సభలనిర్వహించాలి. పదో తేదీన 8, 9, 11,12,13, వార్డులలో పైన తెలిపిన తేదీల్లో 99 రోజుల ప్రణాళికముగింపుసమావేశాలు నిర్వహిస్తున్న దృష్ట్యా అయ వార్డులోని ప్రజలు సమస్యలను కౌన్సిలర్స్ అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని ఈ సభ లు ప్రతిరోజు ఉదయం తొమ్మిది గంటల నుండి ప్రారంభమవుతాయని కమిషనర్ నరసింహ తెలియజేశారు.

# మెడికల్ బోర్డు తక్షణమే నిర్వహించాలి...

**- టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నిరసన**

**రుద్రంపూర్, జూన్ 3 ప్రభాతవార్త:**



మెడికల్ బోర్డు తక్షణమే నిర్వహించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని, కొత్త గనులను సాధిస్తూ, వాటిలో సింగరేణి ఉద్యోగులతో నడిపిస్తూ సంక్షేమ చర్యలు అమలు చేయాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ అన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెం కార్పొరేట్, ఏరియాలలో అన్ని గనులు మేనేజర్లకు, డిపార్ట్మెంట్స్ హెచ్ఓడి లకు మెమొరండాలు అందజేశారు. సింగరేణి బొగ్గు గని కార్మికులు దుమ్ము ధూళిలో పనిచేస్తూ తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, అనారోగ్య కారణాలుతో డ్యూటీలకు హాజరు కాకపోవడం వలన జీతం రాక, అప్పుల పాలవుతున్నారని అన్నారు. దేశంలోని ఇతర పరిశ్రమలకు భిన్నంగా బొగ్గు గని కార్మికులు పనిచేస్తారని, పని స్థలాలు కాలుష్యం, ప్రమాదాలతో కూడుకుని ఉన్న ప్రతి కార్మికులు తమ ప్రాణాల్ని పణంగా పెట్టి పని చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కెసిఆర్ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, సాహసోపేతంగా తిరిగి కారుణ్య నియామకాల పేరిట కార్మికుడి వారసులకు ఉద్యోగాలను పునరుద్ధరించారని, గత అసెంబ్లీ, సింగరేణి గుర్తింపు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకుండా కార్మికులను మోసగిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ మెంబర్లు కాగితపు విజయ్ కుమార్, బూర్గుల రవికుమార్, ఎంటెక్ మహేందర్, కంచర్ల శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీలు బండారి రాజ్ కుమార్, నమిల్ల వెంకటేశ్వర్లు, రఘువీర్, ఆంజనేయులు, తిరుపతి, సూరజ్, సూర్యనారాయణ, జైపాల్, కుమార్, శ్రీకాంత్, చంద్రశేఖర్, రాజు, రాంబాబు, సంతోష్, రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# యంత్రాలను సద్వినియోగం చేసుకోండి

**నేలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :**
ప్రభుత్వం అందించిన యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు కే. సతీష్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాల్లో ఇటీవల రైతులకు పంపిణీ చేసిన వ్యవసాయ యంత్ర పరికరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు కే. సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించినట్లు చెప్పారు. రైతులు



వాటిని వినియోగించుకొని ఆర్థిక స్వాలంబన సాధించాలని అన్నారు. రైతులకు అవసరమైన జీలుగులు, జనుము పచ్చి రొట్ట విత్తనాలను సబ్సిడీపై సొసైటీల ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు పంట మార్పిడి అలవర్చుకోవాలని చెప్పారు. రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రసీదు లేకుండా రైతులు ఏది కొనుగోలు చేయవద్దని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యం. రాధ, ఏఈవోలు, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ విడత దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

**నేలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :**
నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ మూడవ దశ అడ్మిషన్ ల ప్రక్రియ కొనసాగుతోందని కళాశాల ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్లకు ఈ నెల 15 చివరి తేదీ అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెబ్ ఆప్షన్లకు ఈ నెల 16వ తేదీ వరకు అవకాశం ఉందని, ఇంతకు ముందు దశలో నమోదు చేసుకోలేని విద్యార్థులు కూడా మూడవ దశలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీహెచ్డీ , సెట్, నెట్ అర్హతలతో పాటు అనుభవం కలిగిన అధ్యాపక బృందం పనిచేస్తోందని తెలిపారు. విశాలమైన



ప్రాంగణం, పచ్చని చెట్ల నడుమ ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం ఉందన్నారు. కళాశాలలో గ్రంథాలయం, వర్చువల్ డిజిటల్ తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబులు వంటి ఆధునిక సౌకర్యాలు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. అన్ని ఆధునిక సౌకర్యాలు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఉన్న నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. దోస్త్ రెండవ దశలో సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 5వ తేదీ లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని కోరారు. ఇతర వివరాల కోసం కళాశాల ప్రిన్సిపాల్ సెల్ నెంబర్: 9866494196, దోస్త్ సమన్వయకర్త డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, సెల్ నెంబర్: 9440470587 లను సంప్రదించాలని ఆమె చెప్పారు. అలాగే, ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ చదివే విద్యార్థులకు నాన్ అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ ద్వారా ప్రత్యేక సిలబస్ ను రూపొందించి, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి డిగ్రీ పూర్తయిన వెంటనే జాబ్ మేళాలు నిర్వహించి విద్యార్థులకు ఉపాధి కల్పించనున్నట్లు ఆమె తెలిపారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల



**నేలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్త:**
ఇటీవల గువ్వలగూడెం గ్రామం నందు మృతి చెందిన కందుల కమలమ్మ మృతిని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొలుత మృతురాలు కందుల కమలమ్మ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, తుపాకుల యలగొండ స్వామి, రావెళ్ళ శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సూరపనేని రామకృష్ణ, అక్కినేని నాగేశ్వరరావు, కోలేటి మస్తాన్ రావు, చవళం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధికారుల సూచనలు పాటించాలి



**కూసుమంచి, జూన్ 3 (ప్రభాతవార్త) :**
రైతులు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించాలని మండలవ్యవసాయాధికారిణి రామడుగు వాణి కోరారు. బుధవారం కూసుమంచి మండలంలోని గోపాలరావుపేట, జీళ్లచెరువు, కేశవాపురం గ్రామాలలో పంట అవశేషాలు తగలబెట్టడం ద్వారా కలిగే అనర్ధాలను ప్రచార వాహనంలో ఎల్ఈడీ తెరపై వీడియోలను ప్రదర్శిస్తూ రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల కలిగే అనర్థాలు వాటిని ఏ విధంగా భూమిలో కలియదున్నాలి, అనే అంశంపై రైతులకు వివరించడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం నిషేధిత హెచ్ టీ పత్తిసాగు, విత్తనాల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలు, విచక్షణా రహితంగా ఎరువులను వాడటం వలన కలిగే అనర్ధాలు, నానో ఎరువుల వినియోగం, నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కానీ, మరెవరైనా వ్యక్తులు విత్తనాలను అనుమతి లేకుండా విక్రయిస్తున్నట్లయితే వ్యవసాయ శాఖ వారికి వెంటనే సమాచారం అందించాలని తెలియజేశారు. అనంతరం రైతులతో పంట అవశేషాలు ఇకపై తగలబెట్టబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రవీందర్, సౌమ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పెరుమాళ్ళు ఆశయ సాధన కోసం ఉద్యమించాలి



**నేలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :**
సిపిఎం నాయకుడు పోతనబోయిన పెరుమాళ్ళు ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు ఉద్యమించాలని సిపిఎం జిల్లా నాయకులు గుడపర్తి నాగేశ్వరరావు, పిలుపునిచ్చారు. బుధవారం రాజారాంపేట గ్రామం నందు సిపిఎం నాయకుడు అమరజీవి పోతనబోయిన పెరుమాళ్ళు సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా పోతనబోయిన పెరుమాళ్ళు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో గుడపర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ పెరుమాళ్ళు పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకిత భావంతో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. పెరుమాళ్ళు ఆకస్మిక మృతి సిపిఎం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు, పీర్లెస్ చారి, భూక్య కృష్ణ, మార్తి కొండలరావు, దుగ్గి నరసింహారావు, మహమూద్, షేక్.మజీద్, కొండలు, నవాబు, మల్లేశం, యాకయ్య, ముక్కరాల నరసింహారావు, కంటూ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ లూసీ

**కామేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ బుధవారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. లాల్య తండా గ్రామం లో గుగులోత్ సునీతశ్రీను దంపతుల ఏకైక కుమార్తె వివాహానికి హాజరై మోనిక దిలీప్ నూతన దంపతులను ఆశీర్వదించటం జరిగింది.

## చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం

**కామేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త:**
వెనుకబడిన, నిరుపేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆదివాసి, గిరిజన విద్యార్థుల విద్యా హక్కులు, భూహక్కులు, బంజారా భాష అభివృద్ధి కోసం నిర్వహించిన "చలో ఢిల్లీ" కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భం గా ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ జాతీయ చైర్మన్ విక్రాంత్ భూరియా ను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి డాక్టర్ భట్టు వెంకన్న, ఏఐబీఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి డాక్టర్ భట్టు నాగేశ్వరరావు కలిసి పలు



కీలక సమస్యలను వివరించారు. వెనుకబడిన గిరిజన, ఆదివాసి విద్యార్థుల కు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని కార్పొరేట్ విద్యాసంస్థల్లో 10 శాతం రిజర్వేషన్ ప్రకారం ఉచిత విద్య అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్, బేగంపేటలలో శాశ్వత హాస్టల్ భవనాల నిర్మాణం చేపట్టాలని, ప్రస్తుతం అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న హాస్టళ్ల బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీల నుంచి తొలగించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా అమ్మ పాలెం, కామేపల్లి మండలం గరిడేపల్లి, రాజు తండా, తాసిల్దార్ బంజారా, దోర్నకల్ తదితర మారుమూల ప్రాంతా ల్లో రైల్వే శాఖ ప్రతిపాదించిన లూప్ లైన్ల కారణంగా సు మారు 200 ఎకరాలకు పైగా నిరుపేద ఆదివాసి రైతుల భూములు నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. నిరుపేదల భూములను స్వాధీనం చేసుకోకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని, లేకపోతే వేలాది మంది రైతులు, కార్మి కులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. అలాగే బంజారా భాషను భారత రాజ్యాంగం లోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డాక్టర్ భట్టు వెంకన్న కోరారు. ఈ సందర్భంగా జాతీయ చైర్మన్ విక్రాంత్ భూరియా మాట్లాడు తూ నిరుపేదల సమస్యలను "గల్లీ నుంచి ఢిల్లీ వరకు" తీసు కువెళ్లి ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడంలో భట్టు వెంకన్న, భట్టు నాగేశ్వరరావు సోదరులు చేస్తున్న సేవలను ప్రశంసించారు. వీరు నిజమైన సామాజిక సేవకులని కొనియాడారు. అనంతరం డాక్టర్ భట్టు వెంకన్న విక్రాంత్ భూరియాను శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందజేసి స్వీట్లు పంపి ణీ చేశారు. ఇరువురు సోదరు లు సమర్పించిన వినతి పత్రా లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జాతీయ నాయకత్వం హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ఆ దివాసి జాతీయ ఉపాధ్యక్షు లు బెల్లయ్య నాయక్, కోటి యా నాయక్, ప్రహ్లాద్ రాథోడ్, చంటి నాయక్ తో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆదివాసి, బంజారా నాయకు లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారు బుధవారం తెలిపారు.

# నిరాధార ఆరోపణలు.. కాదంటే ఖబర్దార్..!!

**సంబంధంలేని భూ వివాదాల్లోకి లాగే ప్రయత్నం**

**ఈ భూమికి అధికారులు ఫామ్ ఆయిల్ తోటకు అనుమతులు ఎలా ఇస్తారు!**

**ప్రజల్లో చిన్నచూపు చేయాలని చూస్తే ఖబడ్దార్**

**ఆరోపిస్తున్న భూములకు శంకర్ నాయక్ కు సంబంధం ఏంటి..?**

**వెకిలి రాతలు.. జన దినచర్య సహజ నైజమా?**

**ఈ వార్తలు చూస్తుంటే లైఫ్ బాయ్ సోప్ యాడ్ గుర్తుకొస్తుందా?**

**త్వరలో ప్రజాక్షేత్రంలో నిగ్గు తేలనున్న నిజాలు: మాజీ ఆర్టిఐ కమీషనర్ శంకర్ నాయక్**

ఇల్లందు, జూన్ 3, ప్రభాతవార్త

స్వార్థపూరిత ప్రయోజనాలకై భూ వివాదాలను పులుముతూ తన పేరును అనవసరంగా లాగుతున్న వారిపై మాజీ ఆర్‌టీఐ కమీషనర్ శంకర్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసత్య ప్రచారాలు, నిరాధార ఆరోపణలతో ప్రజల్లో తనను చులకన చేసే ప్రయత్నాలు మానుకోవాలని, లేకపోతే చట్టపం ్మైన చర్యలు తప్ప వని హెచ్చరించారు. ఆ వ్యవ హారాల్లో తగు ఆధారాలతో ప్రజాక్షేత్రంలో నిజా లు నిగ్గు తేలుతాయని, నిరాధార ఆరోప ణలతో సమాజంలో తనను చులకన చేసే వారు



కచ్చి తంగా ప్రజా క్షేత్రంలో తగిన మూల్యం చెల్లిం చుకోక తప్పదని శంకర్ నాయక్ స్పష్టం చేశారు.

### సంబంధంలేని భూ వివాదాల్లోకి లాగే ప్రయత్నం

కొంతకాలంగా కొందరు తనకు ఎలాంటి సంబంధం లేని భూముల వ్యవహారాలను తనపై మోపే ప్రయత్నం చేస్తున్నారని శంకర్ నాయక్ ఆరోపించారు. తాను ఎక్క డా సంబంధం లేని భూముల విషయంలో తన పేరును ప్రస్తావించడం వెనుక ఉన్న లోగుట్టు ఏమిటో ప్రజలు గమనించాలని కోరారు. ఆరోపణలు చేస్తున్న వారు ముం దుగా ఆ భూములకు తనకు ఉన్న సం బంధం ఏమిటో నిరూపించాలని సవాల్ విసి రారు. తన కుటుంబ సభ్యులకు సంబంధించిన భూముల వ్యవ హారాల్లోకి తనను లాగి ఇష్టానుసారంగా వెకిలి రాతలు రాస్తుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

### కాగితాలు లేని భూములకు పామ్ ఆయిల్ తోటకు అధికారులు క్లియరెన్స్ ఎలా ఇస్తారు

ఫామ్ ఆయిల్ తోట ఏర్పాటుకు సంబంధించిన భూముల విషయంలో అన్ని హక్కు పత్రాలు, రెవెన్యూ రికార్డులు, సంబంధిత పత్రాలను పరిశీలించిన అనం తరమే ఆ శాఖ అధికారులు అనుమతులు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం చట్టబద్ధంగా తీసుకున్న నిర్ణయాలను కూడా వక్రీకరించి ప్రజల్లో అపోహలు సృష్టించడం బాధ్య తారాహిత్యమని విమర్శించారు. కుటుంబ సభ్యులకు సంబంధించిన భూ ములు తన పేరు మీద ఉన్నట్లుగా తానేదో లబ్ది పొందుతున్నట్లుగా వస్తున్న ఆరోపణలు 100 శాతం అవాస్తవమని, మసిపూసి మారేడు కాయ చేయాలని చూసే కుట్రలు, కుతంత్రాలను తిప్పి కొట్టేందుకు సిద్ధమన్నారు. తనపై అసత్య ఆరోపణలతో తప్పుడు కథనాలు రాసి ఏదో లబ్ది పొందాలని చూసే వారిని చూస్తే తనకు లైఫ్ బాయ్ సోప్ (బంటి నీ సబ్బు స్లో నా ఏంటి) యాడ్ గుర్తుకు వస్తుందని తెలిపారు.

### నిరాధార ఆరోపణలతో కల్పిత రాతలు

కొంతమంది కావాలనే వాస్తవాలను దాచిపెట్టి వెకిలి రాతలు, కల్పిత కథనాలతో వార్తలు ప్రచు రిస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేకుండా వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దే శంతో కథనాలు రాయడం జర్నలిజం విలువలకు విరుద్ధమని అన్నారు. ఇలాంటి చర్యలు మీడియా విశ్వసనీయతను దెబ్బతీస్తా యని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాసే వార్త విష యంలో ఆరోపణలు చేసే విషయంలో సంబంధిత వ్యక్తి వివరణ తీసుకోవాల్సిన అవసరం జర్నలిజం ప్రాథమిక బాధ్యత అని, అది మరిచి తాము రాసిందే వేదం... చెప్పిందే నిజమనే దోరణిలో ఒంటెద్దు పోకడతో రాతలు రాస్తే ప్రజలు నవ్వుకుంటారని, సమాజంలో విశ్వస నీయతను కోల్పోతారని స్పష్టం చేశారు.

### త్వరలో నిగ్గు తేలనున్న నిజ నిజాలు

తనపై జరుగుతున్న ప్రచారం వెనుక ఉన్న అసలు కా రణాలు, భూ వ్యవహారాలకు సంబంధించిన పూర్తి వి వరాలు త్వరలో ప్రజల ముందుంచుతానని శంకర్ నా యక్ స్పష్టం చేశారు. నిజాలను మరుగునపెట్టి అబ ద్ధా లు, అవాస్తవాలను అక్షర పదాలతో అల్లుతున్న అజ్ఞాను లలో జ్ఞాన వెలుగులు నింపెందుకు ప్రయత్నిస్తానని ఇదే తన ఖిఖిలోక దినచర్య అంటూ కుండ బద్దలు కొట్టారు.

### వ్యక్తిగత భూ సమస్యలను ఎలా ప్రచురిస్తారు?

"నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తి మనోభావాలను దెబ్బతీయాలని చూస్తే తాను చూస్తూ ఊరుకోనని, ప్రజలను తప్పుదోవ పట్టిం చే ప్రతి ప్రయత్నానికి ఆధారాలతోనే సమాధానం చెబుతానన్నారు. నిజం ఎప్పటికైనా వెలుగులోకి వస్తుందని, వ్యక్తిగత భూ సమస్యలను ఎలా వార్తల రూపంలో ప్రచురిస్తూ వ్యక్తిగత విలువలను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. సంబంధం లేని భూ వివాదాల్లోకి తనను లాగి ప్రజల వద్ద చిన్నచూపు చూసేలా చేయాలని చూస్తున్న వారిపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తానని స్పష్టం చేశారు.

---

# అన్నా అంటే నేనున్నానంటున్న రాపర్తి శరత్







**అర్ధరాత్రి ఆపద వచ్చిన ఆదుకునే మనసున్న మా రాజు**

**ఐదేళ్లలో 10 కోట్లతో అభివృద్ధి పనులు**

**మంత్రి తుమ్మల సహకారంతో నిధుల వరద**

**తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు**

**ప్రజల్లో చిరస్థాయిగా నిలిచే పనులు చేపట్టిన రాపర్తి శరత్**

ఖమ్మం టౌన్, ప్రభాతవార్త :

ఖమ్మం నగరంలో రాపర్తి అనే పేరు తెలియని వారు లేరు. ఆ పేరు మీద ఖమ్మం నగరంలో పలు కాలనీలు ఏర్పడ్డాయి. నగరం రోజు రోజు కి విస్తరిస్తుంది. ఖమ్మం లో బైపాస్ రోడ్డు ఏర్పాటు కాకముందు ఆ ప్రాంతంలోని ఎక్కువ శాతం భూములు రాపర్తి వారి కుటుంబ సభ్యులకు చెందినవి. ఆ ప్రాంతంలో గత 30 సంవత్స రాలుగా వెలిసిన నగరాలు రాపర్తి నగర్ పేరుమీద ఏర్పడ్డాయి. ఆ కుటుంబానికి చెందిన రాపర్తి శరత్ కుమార్ 50వ డివిజన్ కార్పొరేటర్ గా గత ఐదేళ్లు పనిచేశారు. తన పదవీకాలంలో ఆ డివిజన్ రూపు రేఖలను మార్చిన ఘనత రాపర్తి శరత్ కు దక్కుతుంది. ఖమ్మం నగరంలోని 50వ డివిజన్ లో రాపర్తి నగర్, రమణగుట్ట, బురాన్పురం, మామిల్ల గూడెంలోని కొంత భాగం ఉన్నవి. అయితే గత పది సంవత్సరాలలో ఈ ప్రాంతాన్ని పట్టించుకున్న నాథుడు లేడు. అలాంటిది శరత్ 2021లో కార్పొరేటర్ గా ఎన్నికైన అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయన తనయుడు తుమ్మల యుగేందర్ ల సహకారంతో దాదాపు రూ 10 కోట్ల పైన నిధులను తీసుకువచ్చి డివిజన్ అభివృద్ధికి కృషి చేశాడు. ముఖ్యం గా రాపర్తి నగర్ ప్రాంతంలో ప్లాట్ల రూపంలో ఉన్న ఖాళీ స్థలాలు ఎక్కువ ఉన్నవి. ఆయన కార్పొరేటర్‌గా ఎన్నికయ్యే నాటికి ఆ ప్రాంతంలో సిసి రోడ్లు కానీ, డ్రైన్లు కానీ లేవు. దీనివలన వర్షం వచ్చిన ప్రతిసారి వర్షపునీరుతో ఖాళీ స్థలాలు నిండి రోడ్లపైనే మోకాళ్ళ లోతు నీరు చేరేది. తద్వారా ఆ ప్రాంతవాసులు రాక పోకలకు ఇబ్బందులు ఏర్పడేవి. సరైన రోడ్లు లేకపో వడంతో మురుగునీరు రోడ్లపైనే ఉండటం వల్ల అసౌ కర్యంగా ఉండేది. ఆ పరిస్థితుల్లో కార్పొరేటర్ గా ఎన్ని కైన శరత్ దాదాపు 7 కోట్ల రూపాయలతో డివిజన్లోని అన్ని ప్రాంతాలలో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించారు. దీనివలన ఆ ప్రాంతంలోను నీరు నిల్వ ఉండే పరిస్థితి లేదు. అంతేకాకుండా ఖమ్మం మాజీ మేయర్ నీరజ సహ కారంతో ఖాళీ స్థలాలను తన సొంత నిధులతో శుభ్రం చేయించి డివిజన్ ప్రజల అభిమానాన్ని పొందాడు.

### దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.....

కూరగాయల మార్కెట్ వెనుక ప్రాంతంలో అనేక ఏండ్ల తరబడి ఆ ప్రాంత ప్రజలు చిమ్మ చీకట్లో మగ్గుతున్నారు. వీధిలైట్లు లేక మార్కెట్ కు వచ్చే వ్యాపారులు, ప్రజలతోపాటు స్థానికులు పడుతున్న ఇబ్బందులు అనేకం.. ఈ సమ స్యను గుర్తించిన మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ సుమారు 6 లక్షల వ్యయంతో మార్కె ట్ వెనుక రోడ్డు కు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వీధిలైట్లను ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలో విద్యుత్ హైటెన్షన్ వైర్లు ఉండటంతో రోడ్డుమీద స్తంభాలు వేయడం కుదరదని విద్యుత్ అధికారులు పేర్కొనగా ఎలాగైనా ఆ సమస్యను పరిష్కరించాలని ఉద్దేశంతో మాజీ కార్పొరేటర్ శరత్ మార్కెట్ భాగంలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. దీని వలన ఆ ప్రాంత ప్రజల జీవితాలు వెలుగులు నింపిన వారయ్యారు. రమణ గుట్ట ఎస్సీ కాలనీలో 30 సంవత్సరాలుగా రోడ్డు లేకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని గమనించిన రాపర్తి శరత్ తన సొంత నిధులతో సుమారు 100 ట్రక్కుల మట్టిని తోలించి కచ్చా రోడ్డున నిర్మించారు. ఆ తర్వాత మంత్రి తుమ్మల సహకారంతో 40 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మించి వారి జీవితాలలో చేరగల ముద్ర వేసుకున్నారు. బురాన్ పురంలో గత 20 సంవత్సరాల క్రితం రాళ్లతో నిర్మించిన డ్రైన్లు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో సుమారు 80 లక్షల వ్యయంతో నూతన డ్రైన్ల నిర్మాణాన్ని చేపట్టారు. హెచ్ పి పెట్రోల్ బంకు ముందు భాగంలో ఉన్న మురుగు కాలవను కోటిన్నర వ్యయంతో వెడల్పు చేసే పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. బురాన్ పురం లోని విద్యుత్ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డు ధ్వంసం కావడంతో సుమారు 50 లక్షలతో నూతనంగా సిసి రోడ్డు నిర్మించారు. మామిల్లగూడెంలో గల ప్రభుత్వ పాఠశాలను ఆధునీకరించి కాంపౌండ్ నిర్మించడంలో రాపర్తి శరత్ కీలకపాత్ర పోషించారు. వార్డు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే ఉద్దేశంతో పీవీ నర్సరావు పార్కులో తన సొంత నిధులతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. డివిజన్ పరిధిలోని సుమారు 15 బోర్లకు మరమ్మతులు చేపట్టారు

### సేవా కార్యక్రమాలలో ముందంజ....

50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు సేవా కార్య క్రమాలలో కూడా ముందంజలో ఉన్నారు. ఎవరైనా ఆపద అని తనను కలిస్తే కొండంత ధైర్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించే మంచి మనసున్న వ్యక్తి. అదేవిధంగా ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి ్మ,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందిస్తున్నారు. డివిజన్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 100 మందికి నూతన రేషన్ కార్డులు, 25 మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు, వందల మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన కార్యాలయంలోనే కంప్యూటర్ ఏర్పాటు చేసి జిరాక్స్ మిషన్ ను సైతం తన సొంత నిధులతో ఏర్పాటుచేసి ఎవరికైనా ప్రభుత్వ కార్యాలయంలో పని ఉంటే తన బండిపై ఎక్కించుకొని పనిచేసే వ్యక్తి శరత్. కరోనా సమయంలో తన సొంత నిధులతో స్ప్రేయింగ్ మిషన్ కొనుగోలు చేసి ప్రతి ఇంటికి స్ప్రేయింగ్ చేయడంతో పాటు కరోనా మందులను అందుబాటులో ఉంచడం, మృత్యువాత గురైన వారి కుటుంబ సభ్యులకు అండదండగా నిలవడం, వరదల సమయంలో అన్నదానాలు చేయడం రాపర్తి శరత్ కు వెన్నతో పెట్టిన విద్య. ఐదేళ్ల కాలంలో రాపర్తి శరత్ చేసిన అభివృద్ధి అందించిన సంక్షేమం చేపట్టిన సేవా కార్యక్రమాలతో ఆ డివిజన్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అర్ధరాత్రి ఫోన్ వచ్చిన టక్కున ఎత్తి వారి సమస్యను వినే శరతుని ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని ఆదరిస్తున్నారు.